WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
మంగళవారం, 17 జూన్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 169
పేజీలు: 08 | వెల: రూ.2:00



## మోడీకి అత్యుత్తమ పురస్కారం

న్యూఢిల్లీ, జూన్16 (సాక్ష్యం): సైప్రస్ పర్యటనలో ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆ దేశ అత్యున్నత పురస్కారం 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ మకరియోస్ 3ను ప్రధానం చేశారు. ప్రధాని ఈ గౌరవాన్ని స్వీకరిస్తూ ఇరుదేశాల మధ్య ఉన్న స్నేహానికి ఈ అవార్డును అంకితం చేస్తున్నట్టు ప్రకటించారు. సైప్రస్

మిగతా 2 లో..



## కోర్టులో నలుగురు ఎమ్మెల్యేలు పిల్

ప్రభుత్వ భూమి ఆక్రమణకు గుర్రైందని వివరణ విచారణ వాయిదా వేసిన కోర్టు


హైదరాబాద్, జూన్16 (సాక్ష్యం): తెలంగాణ హైకోర్టులో నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి,

మిగతా 2 లో..

# మాట నిలబెట్టుకున్నాం

## అన్ని భూములకు సాయం అందజేస్తాం


- బీఆర్ఎస్ పదేళ్ల విధ్వంసం
- సరిచేసేందుకు రోజుకు 18గంటల కష్టం
- రైతునేస్తం కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి
- రైతులకు కాంగ్రెస్‌తో విడదీయరాని బంధం
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



18 నెలల్లోనే రైతుల కోసం లక్ష కోట్లు ఖర్చు పెట్టిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని రేవంత్ గుర్తు చేశారు. ఏ గ్రామంలోనైనా సవాల్ విసురుదాం.. గ్రామ సభలు పెడదాం, గ్రామాల్లో చర్చ పెడదామని రేవంత్ పిలుపునిచ్చారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నుంచి ఆత్మ గౌరవంతో బతికే పరిస్థితి కల్పించామని తెలిపారు. చావుల పునాదులపై అధికారంలోకి రావాలని దురాలోచనతో ప్రతిపక్షం ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. కొంత కాలమైనా సమయం ఇవ్వరా..? సరిదిద్దుకోనివ్వరా? అంటూ ప్రశ్నించారు.

రంగారెడ్డి,జూన్16(సాక్ష్యం): రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రైతువేదికల్లో 'రైతునేస్తం' కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 1500 మంది రైతులు పాల్గొన్నారు. యూనివర్సిటీ ఆడిటోరియం నుంచి మరో 1034 రైతువేదికల్లో రైతునేస్తం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రైతులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1600 రైతువేదికల్లో సీఎం కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ప్రత్యక్షప్రసారం చేసింది. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ..బీఆర్ఎస్ చేసిన విధ్వంసం పదేళ్లు కోలుకోలేనిదన్నారు వాళ్లు చేసిన తప్పులు సరి చేయడానికి రోజుకు

మిగతా 2 లో..



# మిస్సైళ్ల వర్షం

- ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య భీకర యుద్ధం
- ఇరాన్ అణు స్థావరాలపై విరుచుకుపడిన ఇజ్రాయెల్
- టెహ్రాన్ ఇంటెలిజెన్స్ అధికారులు మృతి
- అమెరికా రాయబార కార్యాలయంపై ఇరాన్ దాడి
- ట్రంప్‌ను హత్య చేయడానికి ఇరాన్ కుట్ర
- ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ సంచలన ఆరోపణలు
- శాంతి నెలకొంటుందని ట్రంప్ ఆశాభావం



టెహ్రాన్,జూన్16(సాక్ష్యం): ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య పోరు తీవ్రం అవుతోంది. తాజాగా జరిపిన దాడుల్లో ఇరాన్‌కు చెందిన ఇంటెలిజెన్స్ అధికారులు మృతి చెందారు. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను హత్య చేసేందుకు ఇరాన్ ప్రయత్నించిందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మరో బాంబు పేల్చారు. దీనిపై ట్రంప్ కూడా రియాక్ట్ అయ్యారు. ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్ నిద్రపట్టడం లేదు. మరోసారి బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో టెహ్రాన్‌కు చెందిన ఇంటెలిజెన్స్ అధికారుల్లో కీలక వ్యక్తులు ప్రాణాలు పోయాయి. ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఇంటెలిజెన్స్ చీఫ్ బ్రిగేడియర్ జనరల్ మొహమ్మద్ కజెమి, డిప్యూటీ జనరల్ హసన్ మొహాకిక్ ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయినట్టు సమాచారం. ఇరాన్ రాజధాని టెహ్రాన్ గగనతలంపై పూర్తి ఆధిపత్యం

మిగతా 3 లో..

# జనగణనతోనే కులగణన

తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు

## స్పష్టతనిచ్చిన కేంద్ర హోంశాఖ

న్యూఢిల్లీ,జూన్16(సాక్ష్యం): 2027లో జరగనున్న జన గణనలో భాగంగా కులాల సమాచారాన్ని కూడా సేకరిస్తామని కేంద్ర హోంశాఖ సోమవారం వెల్లడించింది. జన గణనపై కేంద్ర సర్కారు విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో కులగణన ప్రస్తావన లేదంటూ కొందరు తప్పుదోవ పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని తెలిపింది. "ఈసారి

మిగతా 3 లో..



## నేటినుంచే రైతుభరోసా

- రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ
- ఎకరాలతో సంబంధం లేకుండా అందరికీ వర్తింపు
- సీఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

హైదరాబాద్,జూన్16(సాక్ష్యం): తెలంగాణ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రైతు భరోసాకు సంబంధించిన నగదు.. రైతుల ఖాతాల్లో వేస్తున్నట్లు వెల్లడించారు. జూన్ 16వ తేదీ హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన మంత్రుల సమావేశంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. జూన్ 17వ తేదీ.. మంగళవారం నుంచి రైతు బ్యాంక్ ఖాతాల్లో.. రైతు భరోసా డబ్బులు జమ చేయనున్నట్లు చెప్పారాయన. ఎకరాలతో సంబంధం లేకుండా.. అంటే ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేశారు సీఎం. ఎకరాలకు సీలింగ్ అంటూ ఏమీ లేదని..

మిగతా 3 లో..

## రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలలో పూర్తి స్థాయి వసతులు

కార్యాచరణ ప్రణాళికను వెంటనే సిద్ధంచేయండి
అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
అవసరాలు, నిధులపై నివేదిక ఇవ్వాలని ఆదేశం



హైదరాబాద్,జూన్16(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని.. ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి అక్కడ ఏం అవసరాలు ఉ న్నాయి. ఎంత మేర నిధులు కావాలి, తక్షణమే పూర్తి చేయాల్సిన పనులు, ప్రభుత్వపరంగా అందించాల్సిన సహాయం తదితర వివరాలతో నివేదికను సమర్పించాలని సీఎం

మిగతా 2 లో..

# ఎన్నిసార్లైనా విచారణకు వస్తా..

## రేవంత్‌కు దమ్ముంటే లైవ్‌డిటెక్టర్‌కు సిద్ధమా..?

- అక్రమ కేసులతో ప్రశ్నించేతత్వాన్ని ఆపలేరు
- జైలు.. కేసులు మాకు కొత్తకాదు..
- ప్రజలే రేవంత్‌కు గుణపాఠం చెప్తరు
- ఎన్ని కేసులు పెట్టినా అభయపడేది లేదు
- ఇప్పటికే 14 కేసులు.. మరో 1400 కేసులు పెట్టుకో
- ఆనాడు తెలంగాణ కోసం జైలుకెళ్లాం
- నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడం
- తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్



హైదరాబాద్ జూన్16 (సాక్ష్యం): అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల కంటే.. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడంలో శ్రద్ధ చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి మీకు ధైర్యం ఉంటే లైవ్‌డికెక్టర్ పరీక్షకు రావాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి చెప్పుకోవడానికి చేసిందేమీ లేదని, విచారణలు.. కమిషన్లు అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. తమకు చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని.. ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వస్తానని చెప్పారు. తెలంగాణ కోసం ఇప్పటికే జైలుకు వెళ్లొచ్చానని, మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడేది తేల్చిచెప్పారు. ఏసీబీ విచారణకు హాజరయ్యేందుకు తెలంగాణ భవన్ నుంచి బయల్దేరే ముందు కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'నిజం నిలకడ మీద తెలుస్తుందని, చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని తెలిపారు. కాబట్టే ఏసీబీ విచారణకు ఎన్నిసార్లు పిలిచినా వస్తామని చెప్పారు. విచారణకు పిలవడం ఇది మూడోసారని.. మూడుసార్లు కాదు.. 30 సార్లు అయినా విచారణకు

మిగతా 2 లో..

## స్థానిక ఎన్నికలపై ముందే ఎలా చెబుతారు

పొంగులేటి వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ అసహనం

హైదరాబాద్,జూన్16(సాక్ష్యం): స్థానిక సంస్థల ఎన్నికలపై రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల అంశంతో ముడిపడి ఉన్న ఈ ఎన్నికల విషయంలో మంత్రి పొంగులేటి ప్రకటన చేయడాన్ని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తప్పుబట్టారు. ఈ తరహా అంశాలను కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని, వాటిని ముందుగానే

మిగతా 3 లో..

# కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు

ఎంతమాత్రం ఇది పనికి వచ్చే ప్రాజెక్ట్ కాదు
గతంలోనే దీనిపై బిజెపి స్పష్టత ఇచ్చింది
నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక కూడా తెలిపింది

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,జూన్16(సాక్ష్యం): కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణలోని పాలక పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మేరకు నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సీబీఐ విచారణపై మోహం మార్చుకుందని వ్యాఖ్యానించారు. అలాగే బీసీ గణనపై మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం

మిగతా 3 లో..



# సంపాదకీయం

## ఇరాన్ యుద్ధంతో చమురు ధరలపై ప్రభావం

ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య మొదలైన యుద్ధం తీవ్ర రూపం దాలుస్తుండటంతో చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ఇక ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకు కూడా వ్యాపిస్తే మాత్రం ప్రపంచ ఇంధనానికి జీవనాడి లాంటి హర్మూజ్ జలసంధి మూతపడే ప్రమాదం ఉంది. కేవలం కొన్ని కిలోమీటర్ల వెడల్పున్న ఈ ప్రదేశం నుంచి ప్రపంచం వాడే చమురులో ఐదో వంతు రవాణా అవుతుందంటే దాని ప్రాముఖ్యత అర్థం చేసుకోవచ్చు. అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం–ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఇరు దేశాలు ఇందులో అత్యధిక భాగం తమదే అని చెబుతున్నాయి. దీనిలో రెండు షిప్పింగ్ లేన్లు ఉన్నాయి. ఇందులో వెరీలార్జ్ క్రూడ్ క్యారియర్లు సులువుగా ప్రయాణించగలుగుతాయి. దీనిలో ఒమన్ తీరం నుంచి నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోకి ప్రవేశిస్తాయి. చమురును నింపుకొని ఇరాన్ సమీపం నుంచి హర్మూజ్‌ను దాటి బయటకు వస్తాయి. పశ్చిమాసియాలో ఈ యుద్ధం వల్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య సంక్షోభం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగు తున్నాయి. ఈ ప్రభావం భారత చమురు మార్కెట్‌తో పాటు గ్యాస్ కంపెనీలపై ఆర్థికంగా ఒత్తిడి పడే అవకాశం ఉన్నది. ఐఐసీఐ సెక్యూరిటీస్ నివేదిక ప్రకారం.. ముడి చమురు ధర ప్రస్తుతం బ్యారెల్‌కు 73 డాలర్ల నుంచి 74 డాలర్ల వరకు ఉన్నది. అయినప్పటికీ.. చమురు మార్కెట్ కంపెనీల ఆదాయంపై ప్రభావితమవుతున్నది. అదే సమయంలో అప్‌స్ట్రీమ్ కంపెనీల ఆదాయం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నది. అప్‌స్ట్రీమ్ కంపెనీలు చమురు, గ్యాస్ పరిశ్రమ ప్రారంభ భాగంలో పని చేస్తుంటాయి. భూమి నుంచి చమురు, గ్యాస్‌ను వెలికితీసే పక్రియ. ఇది గ్యాస్ కంపెనీలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశాలున్నాయి. ఎల్ఎన్‌జీ ముడి చమురుకు సంబంధించింది. ముడి చమురు ధర పెరిగితే.. ఎల్ఎన్‌జీ ధర సైతం పెరుగు తుంది. చమురు ధరల్లో ఈ పెరుగుదల ఇప్పటికీ 2025 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పెరుగుదల కంటే తక్కువగా ఉందని పేర్కొంది. ప్రస్తుత పెరుగుదల గత నాలుగు సంవత్సరాల సగటు కంటే చాలా తక్కువగా ఉన్నది. ప్రస్తుతం, బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు దాదాపు 75 డాలర్లుగా ఉన్నది. ఇది 2026 ఆర్థిక సంవత్సరానికి విశ్లేషకుల అంచనా 68 డాలర్ల కంటే కంటే దాదాపు 6–7 డాలర్లు ఎక్కువ. అయినప్పటికీ, ముడి చమురు ధరలు 2022–25 సగటు కంటే 9డాలర్లు తక్కువగా.. 25 ఆర్థిక సంవత్సరం సగటు కంటే 4డాలర్లు తక్కువగా ఉన్నది. డిమాండ్ లేకపోవడం మార్కెట్‌ను ఆధిపత్యం చేస్తుంది. అయితే, ఇంధన కంపెనీ స్టాక్స్ హెచ్చుతగ్గులను చూస్తున్నాయి. ఇది ప్రపంచ అనిశ్చితుల మధ్య మార్కెట్ ఆందోళనలను ప్రతిబింబిస్తున్నది. దీని వెనుక కారణం హార్ముజ్ జలసంధిలో తీవ్రమవుతున్న సంక్షోభం కారణం. హార్ముజ్ జలసంధి ప్రపంచంలోని కీలకమైన సముద్ర మార్గాల్లో ఒకటి. ఎందుకంటే ఇది పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్‌ను కలుపుతుంది. ప్రపంచంలోని చమురు రవాణాలో ఎక్కువ భాగం ఈ మార్గం గుండా వెళుతుంది. భారతదేశం చమురు దిగుమతుల్లో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ, ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో సగానికిపైగా హార్ముజ్ జలసంధి గుండా వెళతాయి. ఈ మార్గంలో ఏదైనా ఆటంకాలు ఎదురైతే.. భారత్ ఇతర వనరులు, మార్గాల కోసం వెతకాల్సిన అవసరం ఏర్పడుతుంది. భారత్ అవసరాలకు వాడే చమురులో 40 శాతం ఈ మార్గం నుంచే రవాణా అవుతోంది. ఇరాక్, సౌదీ, యూఏఈ, కువైట్, ఖతార్ నుంచి మనం దిగుమతి చేసుకొంటున్నాం. మన దేశం వినియోగించే ఇంధనంలో 90 శాతం వివిధ మార్కెట్ల నుంచి దిగుమతి చేసుకొంటున్నాం. ఈ క్రమంలో హర్మూజ్ జలసంధి మూసుకుపోతే.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవడంతోపాటు.. రవాణా, బీమా ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి. దీంతో దేశీయంగా పెట్రోల్, డీజిల్, ఎల్ఎన్‌జీ ధరలకు రెక్కలు రావడం ఖాయం. దీంతో భారత ప్రభుత్వ రంగంలోని చమురు సంస్థల ఆర్థిక పరిస్థితి మళ్లీ దారుణంగా మారుతుంది. ఈ నేపథ్యంలో జూన్ 13న కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి మాట్లాడుతూ దేశీయ అవసరాలకు సరిపడా చమురు సరఫరా అవుతుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే వివిధ దేశాలతో మనకు ఉన్న చమురు ఒప్పందాలకు తోడు.. మనకు ఉన్న వ్యూహాత్మక నిల్వలు 74 రోజులకు సరిపోతాయి. ఇరాన్ ఎన్నడూ హర్మూజ్ జలసంధిని మూయలేదు. వాస్తవానికి టెహ్రాన్ ఉత్పత్తి చేసే చమురులో 80శాతం చైనా కొనుగోలు చేస్తుంది. ఈ నేపథ్యంలో హర్మూజ్‌ను మూస్తే.. దాని ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారుతుంది. గతంలో ఇరాన్–ఇరాక్ యుద్ధం సమయంలో కూడా ఈ జలసంధి తెరిచే ఉంది. 1973లో ఈజిప్ట్–ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమదేశాలపై నాడు సౌదీ అరేబియా, దాని మద్దతుదారులు చమురు వ్యాపారం నిలిపేశారు. కాకపోతే ఇప్పుడు అలాంటి నిర్ణయాలు పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు. కొంతకాలం కిందట వరకు అమెరికా అత్యధికంగా ఇంధనం దిగుమతి చేసుకొనేది.. ఇప్పుడు అది కూడా భారీ ఎత్తున చమురును ఎగుమతి చేస్తోంది. ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల పీపాల చమురు వివిధ దేశాలకు వెళుతుంది. ఇది మొత్తం ప్రపంచం వినియోగించే దానిలో ఐదో వంతుకు సమానం. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒక వంతు ఎల్ఎన్‌జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది. దీనిలో అత్యధికం ఖతార్ ఎగుమతి చేస్తుంది. ఈ జలసంధిలో ఏర్పడే ఏ అంతరాయమైనా ప్రపంచ వాణిజ్యాన్ని గజగజలాడిస్తుంది. దీన్ని గుర్తించిన అమెరికా బహ్రెయిన్‌లో తన ఫిఫ్త్ ఫ్లీట్ స్థావరాన్ని ఏర్పాటు చేసుకొంది. ఇక ఈ మార్గం నుంచి వచ్చే చమురు, ఎల్ఎన్‌జీ అత్యధికంగా భారత్, చైనా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు ఎగుమతి అవుతోంది. 1980–88 వరకు జరిగిన ఇరాన్–ఇరాక్ యుద్ధం ప్రభావం జలసంధిపై పడింది. నాడు ఇరు దేశాలు పరస్పర ఎగుమతులను దెబ్బతీసేందుకు.. ట్యాంకర్లపై దాడులు చేసుకొన్నాయి. దీనిని ట్యాంకర్ వార్ అని కూడా అంటారు. ఆ సమయంలో వివిధ దేశాల పతాకాలపై ప్రయాణించిన దాదాపు 450కు పైగా నౌకలపై ఇరు దేశాలు దాడులు చేశాయి. తాజా యుద్ధం వల్ల ఈ జలసంధి మూసేస్తే పరిస్థితి దారుణంగా ఉండనుంది. ప్రధానంగా భారత్‌పై తీవ్ర ప్రభావం పడనుంది.

# మాట నిలబెట్టుకున్నాం

మొదటిపేజీ తరువాయి..

18 గంటలు పనిచేస్తున్నామని చెప్పారు. రైతులను కాదనుకున్న వారు అధికారంలోకి రాలేరని చెప్పారు. రైతుల ఆశీర్వాదం ఉంటేనే పాలకుల కుర్చీలు పదిలంగా ఉంటాయన్నారు. సర్పంచ్ నుంచి సీఎం వరకు ఏ పదవి రావాలన్నా రైతులకు అండగా నిలవాల్సిందేనని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని అన్నారు. 18 నెలలుగా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వీధి నాటకాలు ఆడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్టాన్ని అప్పుల కుప్పగా మార్చింది. బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేళ్లు కోలుకోలేనిది.



రైతు రుణమాఫీపై మాట నిలబెట్టుకున్నాం. గత పాలకులు వరి వేస్తే ఉరి అన్నారు. మేం వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ ఇస్తున్నాం. రైతును రాజును చేయడమే కాదు..వ్యవసాయాన్ని పండుగ చేస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తున్నాం. మద్దతు ధరతో ధాన్యం కొంటున్నాం. సన్న వడ్లతో పేదల కడుపు నింపుతున్నాం. దేశంలో వరి పండించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. సర్పంచ్ లకు గత ప్రభుత్వమే బకాయి పడింది. గత ప్రభుత్వ బకాయిలు చెల్లిస్తున్నాం . రైతుల కోసం ఇప్పటి వరకు లక్ష కోట్లు ఖర్చు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రైతు భరోసా,రుణమాఫీ, రైతుల సమస్యలు,సన్నవడ్ల బోనస్ పై రైతులను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా సన్న బియ్యం,రైతు భరోసా,బోనస్ పై ఆనందం వ్యక్తం చేశారు. ఇవాళే రైతు భరోసా నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఎకరాల వారీగా కాకుండా అర్హులైన వారందరికీ ఒకేసారి రైతుభరోసా ఇస్తామన్నారు. ‘ 1 కోటి 49 లక్షల 35 వేల ఎకరాలకు రైతు భరోసా నిధులు వేస్తాం. పరిమితి లేకుండా అర్హులైన ప్రతిరైతుకు రైతుభరోసా ఇస్తున్నాం. ఎన్నికరాలు ఉన్నా అన్ని భూములకు సాయం అందజేస్తాం. 9 రోజుల్లోనే అందరికీ రైతుభరోసా పూర్తి చేస్తాం‘ అని భట్టి తెలిపారు. కాంగ్రెస్ కు వ్యవసాయానికి విడదీయరాని సంబంధం ఉందన్నారు. రైతుల కోసం కాంగ్రెస్ ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నాను.

హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని అగ్రి వర్శిటీలో రైతు నేస్తం ప్రారంభం సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. కాంగ్రెస్ అంటేనే రుణమాఫీ,మద్దతు ధర, బోనస్,. కాంగ్రెస్ అంటేనే ఉచిత కరెంట్. కాంగ్రెస్ కు రైతులకు విడదీయరాని సంబంధం ఉంది.

1034 వేదికల్లో రైతు నేస్తం ప్రోగ్రాం. రైతుల కోసం ఎన్నో పథకాలు అమలు చేశాం. అధికారంలోకి రాగానే రైతుల రుణమాఫీ చేశాం. రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంట నష్టపోతే రైతులకు పరిహారం ఇవ్వలేదు. ఐదేళ్లలో రైతుల కోసం మూడున్నర లక్షల కోట్లు ఖర్చు చేస్తాం. ఆర్థిక పరమైన ఇబ్బందులున్నా ఒక్క పథకాన్ని ఆపలేదు. సీఎం రేవంత్ రైతు భరోసా నిధులు ఇక్కడి నుంచే రిలీజ్ చేస్తారు. ఎన్ని ఎకరాలున్నా వ్యవసాయ యోగ్యమైన భూములకు పూర్తి స్థాయిలో రైతు భరోసా ఇస్తామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. 9 రోజుల్లో ప్రతి రైతులందరి ఖాతాలో డబ్బులు పడతాయని చెప్పారు.

### ఎన్నిసార్లైనా

# విచారణకు వస్తా..

మొదటిపేజీ తరువాయి..

వస్తానని అన్నారు. మా మీద కేసులు బనాయించి మమ్మల్ని ఇబ్బంది పెట్టి, కమిషన్లు వేసి మమ్మల్ని వేధించినంత మాత్రాన ప్రజల తరఫున ప్రశ్నించకుండా బంద్ చేస్తామనుకుంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకం అజ్ఞానం అవుతుంది తప్పా ఇంకొకటి కానేకాదని ధ్వజమెత్తారు. కేసీఆర్, హరీశ్‌రావును కాళేశ్వరం కమిషన్ల ముందు కూర్చోబెట్టారు. వారిని కమిషన్ ముందు కూర్చోబెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నన్ను మళ్లీ ఏసీబీ విచారణకు పిలిచి రాక్షస ఆనందం పొందుతున్నారని, అవసరమైతే నన్ను అరెస్టు కూడా చేస్తారు కావచ్చు అని అనుమానం వ్యక్తంచేశారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో కూడా జైలుకు వెళ్లొచ్చా... ఫార్ములా ఈ రేసులో తెలంగాణను ప్రపంచంలో నంబర్ వన్ చేశామని గుర్తుచేశారు. మీరు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు నెరవేర్చే వరకు మేము ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. మీరు ఇచ్చిన 420 హామీలు, దొంగ ఆరు గ్యారెంటీలు, మీరిచ్చిన డిక్లరేషన్లను అమలుచేయాల్సిందేనని డిమాండ్‌చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తోందని సంకేతాలు వస్తున్నాయని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదని అన్నారు. ఏదో ఒక కమిషన్, ఎంక్వయిరీ అంటూ కాలయాపన చేస్తున్నాడు. కాంగ్రెస్, బీజేపీ దొంగనాటకాలు, దొంగ బాగోతం అంతా తెలంగాణ ప్రజలకు అంతా అర్థమయింది. ఒక కేసు కాదు ఇంకా వెయ్యి కేసులు పెట్టినా మిమ్మల్ని ప్రశ్నిస్తూనే ఉంటాం. మాలో ఒకరిద్దరినీ జైలులో పెట్టొచ్చు. కానీ లక్షలమంది కేసీఆర్ సైన్యాన్ని టచ్ చేసే ధైర్యం మీకు లేదని కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు పెట్టుకునేలా ... స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఫుట్‌బాల్ ఆడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కేసులో ఏసీబీ విచారణ అనంతరం ఆయన తెలంగాణ భవన్‌లో మాట్లాడారు. ఇలాంటి కేసులు పెట్టి ఏదో సాధిస్తానని రేవంత్‌రెడ్డి అనుకుంటున్నడు. రేవంత్‌రెడ్డికి

చెప్పేది ఒక్కటే. నాపై ఇప్పటి వరకు 14 కేసులు పెట్టారు. ఇంకో 1400 కేసులు పెట్టుకో.. అవసరమైతే జైలులో పెట్టుకో. ఏమన్న చేసుకో. భయపడేది లేదన్నారు. తెలంగాణ కోసం ఆనాడు జైలుకు పోయినం. అవసరమైతే తెలంగాణ ప్రతిష్టను పెంచేందుకు తీసుకున్న నిర్ణయం వల్ల జైలుకు వెళ్లాల్సి వస్తే భయపడేటోడు ఎవడూ లేడు. నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడమని అన్నారు. చిట్టినాయుడు రాసిచ్చిన ప్రశ్నలు తప్పా ఏం విషయం లేదని కెటీఆర్ విమర్శించారు. ఫార్ములా ఈ రేసులో ఆయన ఏసీబీ విచారణకు హాజరయ్యారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌కు వచ్చిన నేతలతో మాట్లాడారు. ’ఈ ఫార్ములా కార్ రేస్‌పై చర్చ పెట్టాలని అడిగితే రేవంత్‌రెడ్డి పారిపోయిండు. ఫార్ములా–ఈ రేస్‌పై నేనేదో తప్పు చేసిన.. కేసీఆర్ ప్రభుత్వం ఏదో తప్పు చేసిందని అంటున్నవ్ కదా.. దమ్ముంటే చర్చపెట్టు అసెంబ్లీలో పట్టుపడితే పారిపోయిండు. నాలుగు గోడల మధ్యల ఎందుకు.. నాలుగు కోట్ల మంది ముందు మాట్లాడుదామంటే పారిపోయిండు. పోనీ ఇట్ల కాదు బద్నాం క్యాంపెయిన్ ఎన్ని రోజులు నడుపుతవ్..? ఈ దేశంలో ఏ రాజకీయ నాయకుడు అడగని విధంగా నేను అంటున్నా.. నువ్వు ముందుకు రా నేను తప్పు చేయలేదు. నిజాయితీకి ధైర్యం ఎక్కువ కాబట్టి.. అవసరమైతే లై డిటెక్టర్ పరీక్ష చేయించుకుంటా.. నువ్వు కూడా రా అంటే పత్తా లేదు’ మండిపడ్డారు. అయినా, మళ్లీ విచారణకు వెళ్లాను. న్యాయస్థానాలపై నమ్మకం ఉన్న వ్యక్తులుగా ఎన్నిసార్లు పిలిచినా వస్తా అని చెప్పినా. పొద్దున నుంచి తొమ్మిది గంటలు ఒకటే ప్రశ్న.. అటు తప్పి.. ఇటు తిప్పి అడుగుడు. ఇక్కడి నుంచి ఎట్టి పరిస్థితుల్లో ఫార్ములా ఈ రేస్ పోవద్దని.. మొదటి సంవత్సరం విజయవంతంగా నిర్వహించిన తర్వాత.. రెండో సంవత్సరం కూడా ఇక్కడే ఉండాలని.. ప్రభుత్వపరంగా విధానపరమైన నిర్ణయం తీసుకున్నాం. తీసుకొని మరి కొంత

డబ్బులు చెల్లించాం. ఒక్క రూపాయి కాదు పైసా అవినీతి జరుగలేదు. ఇక్కడి నుంచి పైసా పోయింది అక్కడ ఉన్నది. ఇందులో అవినీతి ఎక్కడ ఉందని ఏసీబీ అధికారులను అడిగితే సమాధానం లేదు. ఏందంటే..౹ ÷ల్ ఇటు పోయిందా.. ఇటుకేలి పోయిందా.. కుడిచేతిలో నుంచి ఇచ్చిన పైసలు.. ఎడమ చేతిలో నుంచి పైసలు ఇచ్చినవా.. అంటూ పనికి మాలిన ప్రశ్నలు తప్పా.. చిట్టినాయుడు రాసిచ్చిన ప్రశ్నలు తప్పా ఏం లేదు విషయం. మొన్న చెప్పినా ఇవాళ చెప్పిన.. ఇది లొట్టపీసు కేసు. ఈయన లొట్టపీసు ముఖ్యమంత్రి. వీళ్లతోని ఏది కాదు. పరిపాలన చేతకాదు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ధైర్యం లేదు. దద్దమ్మ రాజకీయంతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. మొన్న తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ కమిషన్ ముందుకు పిలిచారు. అంతకు ముందు హరీశ్‌రావును కమిషన్ ముందుకు పిలిచారని గుర్తు చేశారు కేటీఆర్.

మిమ్మల్ని అందరినీ కోరేది ఒకటే.. ఇది డైలీ సీరియల్‌లా అయిపోయింది. ఒక రోజు పిలుచుడు. ఎట్లాంటే ఒక రోజు పిలుచుడు.. తొమ్మిది గంటలు కూర్చుండబెట్టి.. చాయి తాగిపించి.. ఏం చేస్తాం సర్.. మాకు పై నుంచి ఆదేశాలు ఉన్నయ్.. ఏం చేయాలంటూ అడిగిందే అడుగుతున్నరు’ అన్నారు. మనమందరం పార్టీగా దృష్టి సారించాల్సింది రెండు పనులపై. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బరి గీసి, లైన్ గీసి.. ఒక్కో కాంగ్రెస్ నాయకుడిని ఫుట్‌బాల్ ఆడుడెట్లా? ఎట్లా కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడగొట్టాలనే దానిపై దృష్టి పెడుతాం. ఈ నెల 21న కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభించి ఆరు సంవత్సరాలు కాబోతున్నది. 2019 జూన్ 21న కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన రోజు. ఆ రోజును సార్‌ని అడిగి పార్టీగా కాళేశ్వరం గొప్పదనం ప్రజలకు చెబుదాం అనే ఆలోచన చేయాల్సి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా కొంత కార్యక్రమాలు చేయాల్సి ఉంది. మనకు నోటీసులు వచ్చుడు పోవుడు రోటీన్. పాత చింతకాయపచ్చడి. దీని గురించి పట్టించుకోవాల్సిన అవసరం.. ఆందోళన పడాల్సిన అవసరం లేదు. పెడితే 15 రోజులు జైలులో పెడుతడు. చేసేది ఏమీ లేదు. లొట్టపీస్ ముచ్చట. రేవంత్‌రెడ్డి భయపడేటోడు ఎవడూ లేడు రేవంత్‌రెడ్డి గుర్తుపెట్టుకో.. నీలాగా లుచ్చా పనులు చేసి.. రూ.50లక్షల బ్యాగులతో దొరికిన దొంగలు ఎవరూ మా పార్టీలో ఎవరూ లేరు. నీలాగా లుచ్చా పనులు చేసి.. అడ్డదారిలో పదవులు కొనుక్కొని ముఖ్యమంత్రి, పీసీసీ ప్రెసిడెంట్ అయ్యే లుచ్చా పనులు చేసినోడు ఎవడూ లేడు’ అంటూ తీవ్రంగా స్పందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యి ఉండి.. జై తెలంగాణ అనకపోతే నిన్ను ఏం పేరుతో పిలవాలి. ముఖ్యమంత్రిగా ఉండి.. తెలంగాణ రాష్టాన్ని ప్రతిరోజూ కించపరిస్తే నిన్న ఏమని పిలవాలే. తెలంగాణ రాష్టాన్ని దివాళా తీసిన రాష్ట్రం అన్నవారిని ఏం అనాలి. తెలంగాణ సీఎంగా ఉండి.. ఢిల్లీకి పోతే అపాయింట్‌మెంట్ ఇస్తలేరు.. దొంగను చూసినట్లు చూస్తున్నరని అంటే ఏమని అనాలని అన్నారు. ఆయనకు ఒకటే షోకు. నేను నెల రోజులు జైలులో ఉన్న లుచ్చా పని చేసి.. వీళ్లను కూడా కొన్నిరోజులు జైలుపెట్టాలి అన్నదే ఆయనకున్న షోకు, పైశాచిక ఆనందం ఒక్కటే. శాడిస్టులు కొందరు ఉన్నట్లు.. నాకు దక్కనిది ఎవరికీ దక్కద్దు అన్నట్టు.. నాకు జరిగింది నీకు జరగాలి అన్నట్లుగా జైలులో పెట్టాలన్నదే షోకు. అందుకే ఇవాళ అధికారులకు నేను చెప్పిన.. మీకు పై నుంచి ఆదేశాలు రావొచ్చు ఇప్పటికే.. వస్తే పెడితే జైలులో పెట్టుకొమ్మని చెప్పాను. పదిహేను రోజులు రెస్ట్ తీసుకొని వస్తానని చెప్పాను. ఇప్పుడు మళ్లీ చెబుతున్నా.. తప్పు చేయలేదు.. తలదించుకునే పని ఎంతమాత్రం చేయలేదు. తెలంగాణ ప్రతిష్టను పెంచే పని చేశాం. తెలంగాణ ప్రతిష్టను ఆకాశం స్థాయికి తీసుకెళ్లాం తప్పా తప్పు చేయలేదు. అది కాళేశ్వరం ప్రాజెక్టు కావొచ్చు.. ఫార్ములా ఈ కావొచ్చు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం. చేయని తప్పుకు ఇవాళ కేసీఆర్, హరీశ్‌రావును పిలిచి ఇబ్బందిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మన కార్యకర్తల, నేతల ఆత్మస్థయిర్యం దెబ్బతీసే ప్రయత్నం కమిషన్ ముందు చేస్తున్నారు. ఇక్కడ ఏసీబీ అని పెట్టి.. ఎలాంటి అవినీతి జరగని కేసులో.. అవినీతి నిరోధకశాఖను ఇన్వాల్వ్ చేశారు. మా ఆర్ఎస్ ప్రవీణ్ అన్న చెప్పిండు.. నా చరిత్రలో ఇంత తుఫేల్ కేసు ఎప్పుడూ చూడలేదు.. 26 సంవత్సరాలు ఐపీఎస్ అధికారిగా పని చేసినా.. ఇలాంటి కేసు చూడలేదన్నారు’ అన్నారని కేటీఆర్ తెలిపారు.



## మోడీకి అత్యుత్తమ పురస్కారం

మొదటిపేజీ తరువాయి..

అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ చేతుల మీదుగా మోదీ ఈ పురస్కారం అందుకున్నారు. రిపబ్లిక్ ఆఫ్ సైప్రస్ తొలి అధ్యక్షుడు మకరియోస్ 3 పేరుతో ఈ అత్యున్నత పురస్కారాన్ని ఏర్పాటు చేశారు. సైప్రస్ ప్రభుత్వ అవార్డు 140 కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్టు ప్రధాని ఈ



సందర్భంగా పేర్కొన్నారు. ఇరుదేశాల సంస్కృతి, సోదరభావం, వసుదైవ కుటుంబ భావనకు ప్రతీక అని చెప్పారు. రెండు దేశాల మధ్య క్రియాశీల భాగస్వామ్యం కొత్త శిఖరాలకు చేరుకుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌లో భారత ప్రధాని ఒకరు పర్యటించడం ఇదే ప్రథమం.అవార్డు ప్రదానానికి సంబంధించిన వీడియోను ప్రధాని సామాజిక మాధ్యమం ‘ఎక్స్’లో పోస్ట్ చేశారు. సైప్రస్ అవార్డు అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని, ఇరుదేశాల మధ్య స్నేహానికి ఈ అవార్డును అంకితం చేస్తున్నామని చెప్పారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం సైప్రస్ చేరుకున్న ప్రధానికి నికోస్ క్రిస్టోడౌలిడెస్ విమానాశ్రయంలో సాదర స్వాగతం పలికారు. సైప్రస్ పర్యటన అనంతరం కెనడాకు మోదీ పయనమవుతారు. అక్కడ జరుగనున్న జీ-7 సదస్సులో పాల్గొంటారు. చివరిగా క్రొయేషియాలో అధికారిక పర్యటన జరుపుతారు. అయితే తనకు పురస్కారం అందించిన నికోస్ క్రిస్టోడౌలిడెస్‌కు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. “సైప్రెస్ అధ్యక్షులైన మీకు, మీ దేశ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ గౌరవం నా ఒక్కరిది మాత్రమే కాదు, 140 కోట్ల మంది భారతీయులది. వారి సామర్థ్యాలు, ఆకాంక్షలకు గౌరవం లాంటిది. మా దేశ సాంస్కృతిక సోదరభావం, వసుదైవ కుటుంబం అనే సిద్ధాంతానికి గౌరవం వంటింది. ఈ పురస్కారాన్ని అత్యంత వినయం, కృతజ్ఞతతో స్వీకరిస్తున్నాను” అని మోదీ తెలిపారు.రెండు దేశాల మధ్య సంబంధాలు కొత్త శిఖరాలను చేరుకుంటాయని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. “రాబోయే కాలంలో మన క్రియాశీల భాగస్వామ్యం కొత్త శిఖరాలను చేరుకుంటుందని నాకు నమ్మకం ఉంది. రెండు దేశాల పురోగతిని బలోపేతం చేయడమే కాకుండా శాంతియుత, సురక్షితమైన ప్రపంచ వాతావరణాన్ని నిర్మించడంలో కూడా దోహదపడతాం” అని మోదీ చెప్పారు. ఆ తర్వాత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు “విశ్వసనీయ భారత్- సైప్రస్ స్నేహానికి, 1.4 బిలియన్ల భారతీయ ప్రజలకు అంకితం చేసిన అవార్డు. సైప్రెస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్, మోదీకి గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకారియోస్ 3ని ప్రదానం చేశారు. ఈ గౌరవం రెండు దేశాల ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని, కలిసి పనిచేయడానికి ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది” అని తెలిపారు.

## కోర్టులో నలుగురు ఎమ్మెల్యేలు పిల్

మొదటిపేజీ తరువాయి..

అనిరుద్‌రెడ్డి, మురళినాయక్‌లు పిల్ దాఖలు చేశారు. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందంటూ ఎమ్మెల్యేలు పిల్ వేశారు. ఈ పిటీషన్‌పై సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ఖాజాగూడలోని సర్వే నెం.119, 122లో ఉన్న 27.18 ఎకరాల భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించారని న్యాయవాది కోర్టుకు వివరించారు. సర్వే నెంబర్‌ని మార్చి పోరంబోకు భూమిని ఆక్రమించారని పిల్‌లో ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. 2023లో రంగారెడ్డి కలెక్టర్ నిరభ్యంతర పత్రం జారీ చేయడంతో జీహెచ్ఎంసీ భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చిందని న్యాయవాది తెలిపారు. ప్రస్తుతం ఆ స్థలంలో 8 టవర్లలో ఒక్కో దాంట్లో 47 అంతస్థులు నిర్మిస్తున్నారని న్యాయవాది చెప్పారు. ఖాజాగూడ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు ఉన్నాయని చిక్కుడు ప్రభాకర్ న్యాయస్థానానికి వివరించారు. ఓ ప్రైవేట్ పాఠశాలకు 150మీటర్ల పరిధిలోనే రెడీమిక్స్ ప్లాంట్ ఏర్పాటు చేశారని న్యాయవాది తెలిపారు. దీనివల్ల పర్యావరణం కాలుష్యమై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకునేలా తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించాలని న్యాయస్థానాన్ని ఎమ్మెల్యేలు కోరారు. ఈ భూమికి సంబంధించి సీఎస్, ప్రతివాదులకు మరోసారి వినతిపత్రం ఇవ్వాలని పిటీషనర్లను సీజే ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

## రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలలో పూర్తి స్థాయి వసతులు

మొదటిపేజీ తరువాయి..

ఆదేశించారు. వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఐసీసీసీలో సోమవారం ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ వైద్య మండలి ఎన్ఎంసీ రాష్ట్రంలోని వైద్య కళాశాలలకు సంబంధించి లేవనెత్తిన పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నియామకాలు, బోధన



సిబ్బందికి ప్రమోషన్లు, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రుల్లో పడకల పెంపు, ఆయా కళాశాలలకు అవసరమైన వైద్య పరికరాలు, ఖాళీల భర్తీ వీటన్నింటిపై సమగ్ర నివేదిక రూపొందించి అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేస్తామని సీఎం తెలిపారు. కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి నిధులు, అనుమతులకు సంబంధించిన అంశాలుంటే వెంటనే తెలియజేయాలని కేంద్ర మంత్రి నడ్డా, ఆ శాఖ అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరిస్తామని సీఎం పేర్కొన్నారు. నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ (జపాన్ భాష) ను ఒక ఆప్షనల్‌గా నేర్పించాలని, జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉందని సీఎం తెలిపారు. ఈ విషయంలో మనకు మద్దతు ఇచ్చేందుకు జపాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం వెల్లడించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారిని పరీక్షించే వైద్యులు, ఆసుపత్రుల సమయాల పర్యవేక్షణకు ఒక యాప్‌ను వినియోగించే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. విద్యా, వైద్య రంగాలు ఎంతో కీలకమని, ప్రతి నెలా మూడో వారంలో ఈ రెండు శాఖలపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## స్థానిక ఎన్నికలపై ముందే ఎలా చెబుతారు

మొదటిపేజీ తరువాయి..

మీడియాకు వెల్లడి చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. ఒక మంత్రిత్వ శాఖ పరిధిలోని అంశంపై వేరొకరు మాట్లాడడం అనవసరమైన మాట్లాడ్డం ఏంటని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మండిపడ్డారు. అంతేకాదు, ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్న వివాదాస్పద అంశాలపై మాట్లాడేటప్పుడు మంత్రులు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అలాంటి సున్నితమైన విషయాలను మీడియా ముందుకు తీసుకురావడం పట్ల పార్టీ అధిష్ఠానం అసహనం వ్యక్తం చేసింది. ఈ తరహా ప్రకటనలు పార్టీని, ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెట్టే అవకాశం ఉన్నందున పార్టీతో సంప్రదించకుండా ఏ విధమైన ప్రకటనలు చేయొద్దని టీపీసీసీ చీఫ్ మంత్రులకు సూచించారు. ప్రతి మంత్రి తమ శాఖ పరిధిలోని అంశాల పట్ల మాత్రమే స్పందించాలని, కోర్టు పరిధిలో ఉన్న విషయాలపై మాట్లాడేటప్పుడు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని టీపీసీసీ చీఫ్ ప్రభుత్వ మంత్రులను కోరారు.

## జనగణనతోనే కులగణన

మొదటిపేజీ తరువాయి..

దేశంలో నిర్వహించనున్న జనగణనపై నోటిఫికేషన్‌ను ఈరోజే (సోమవారం) అధికారిక గెజిట్‌లో ప్రచురించాం. జనగణనలో భాగంగా కులగణన కూడా జరుగుతుంది" అని హెూంశాఖ అధికార ప్రతినిధి స్పష్టం చేశారు. "జనగణనలో భాగంగా కులగణన కూడా జరుగుతుందని ఈ ఏడాది ఏప్రిల్ 30, జూన్ 4, జూన్ 15 తేదీల్లో మేం(కేంద్ర హెూంశాఖ) విడుదల చేసిన ప్రెస్ రిలీజ్‌లలో ప్రస్తావించాం. అయినా కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించే ఉద్దేశంతో తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారు" అని వెల్లడించారు."16వ జనగణనలో భాగంగా కులగణన చేపడతామని కేంద్ర సర్కారు గతంలో చెప్పింది. సోమవారం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో కులం అనే ప్రస్తావనే కనిపించలేదు. ఈవిషయంలోనూ ప్రభుత్వం యూ-టర్న్ తీసుకుందా?" అని ప్రశ్నిస్తూ సోమవారం రోజు కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఓ ప్రకటన విడుదల చేశారు. కేంద్రంలోని మోదీ సర్కారు యూటర్న్‌ల ఉస్తాద్‌గా మారిందని ఆయన విమర్శించారు. కులగణనను నిర్వహించడంలో, కులాలవారీగా ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులను తెలుసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర నమూనాను అనుసరించాలని కేంద్ర ప్రభుత్వానికి ఆయన సూచించారు.జనగణనపై కేంద్ర సర్కారు గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేయడంతో సోమవారం (జూన్ 16) నుంచే జనాభా లెక్కింపు ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైనట్లుగా భావించాలి. రెండు దశల్లో జనగణన ప్రక్రియను నిర్వహించనున్నారు. మంచు ఎక్కువగా ఉండే జమ్మూకశ్మీర్, లద్దాఖ్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని పలు ప్రాంతాల్లో 2026 అక్టోబరు 1 అర్ధరాత్రి కల్లా జన గణనను పూర్తి చేస్తారు. దేశవ్యాప్తంగా మిగతా అన్ని ప్రాంతాల్లో 2027 మార్చి 1 నాటికి జనాభా లెక్కలను పూర్తి చేస్తారు. మన దేశంలో 15 ఏళ్ల తర్వాత జరగనున్న ఈ జనగణనలో 34 లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలో కొనసాగుతుంది. ప్రభుత్వం సూచించే అధికారిక పోర్టల్స్, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటును సైతం కల్పిస్తారు. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర హెూంశాఖ తెలిపింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతామని పేర్కొంది.

## అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదం

**రమేశ్ బయటపడ్డ ఘటనపై తాజాగా మరో వీడియో**

**విమాన ప్రమాదం నుంచి లేచి నడచుకుంటూ వస్తున్న దృశ్యం**

న్యూఢిల్లీ,జూన్16(సాక్ష్యం): ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన అహ్మదాబాద్ ఎయిరిండియా ప్రమాదం ఘటనలో మరో కొత్త వీడియో బయటకొచ్చింది. జూన్ 12న జరిగిన ఈ విమాన ప్రమాదంలో బతికి బయటపడ్డ ఏకైక వ్యక్తి విశ్వస్ కుమార్ రమేష్ క్రాష్ సైట్ నుంచి బయటకు నడుస్తున్నట్లు మరో కొత్త వీడియో వెలుగులోకి వచ్చింది. మెడికల్ కాలేజీ హాస్టల్ ఆవరణ నుంచి బయటకు వెళుతుండగా అతని వెనుక ఉన్న క్రాష్ సైట్ నుంచి దట్టమైన పొగలు ఎగిసిపడుతున్నాయి. రమేష్ వైట్ టీ షర్టులో నడుస్తూ ఎడమ చేతిలో ఫోన్ పట్టుకుని ఉన్నట్లు ఈ వీడియోలో కనిపిస్తోంది. అతడి వెనకాల అగ్ని పర్వతంలా మండుతోన్న విమాన ప్రమాద దృశ్యాలు కనిపిస్తున్నాయి. దట్టమైన నల్లటి పొగ కమ్ముకోవడంతో పాటు చాలా మంది గందరగోళంతో పరుగెడుతూ కనిపిస్తున్నారు. ఇంతకు ముందు విమాన ప్రమాదం జరిగిన 33 సెకన్లకే ఓ వీడియో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ వీడియోలో రమేష్ గాయాలతో రక్తం కారుతూ నడుస్తూ కనిపించాడు. జూన్ 12న అహ్మదాబాద్ సర్దార్ వల్లభభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయ సమీపంలోని మేఘాని ప్రాంతంలో చెట్టును ఢీకొని ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన సంగతి తెలిసిందే. 230 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలెట్లు, 10 సిబ్బంది మొత్తం 242 మందితో గురువారం మధ్యాహ్నం ఎయిర్ ఇండియా బోయింగ్ విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరింది. ఎయిర్ పోర్టు నుంచి టేకాఫ్ అయిన ఐదు నిమిషాల్లోనే విమానాశ్రయం సమీపంలోని చెట్టును ఢీకొని జనవాసాల్లో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 241 మంది చనిపోయారు. పైలెట్లు, విమాన సిబ్బంది, ప్రయాణికులు అంతా సజీవ దహనమయ్యారు. అయితే మెడికల్ కాజేసీ హాస్టల్ పై పడటంతో మరింత మంది మృతి చెందారు. లండన్‌కు బయలుదేరిన కొద్దిసేపటికే విమానం కూలిపోవడంతో 242 మందిలో 241 మంది మరణించారు. విమానంలోని 11ఎ సీటులో కూర్చున్న రమేష్ ఒక్కడే ప్రాణాలతో బయటపడ్డాడు. అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం నుంచి అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్‌కుమార్ రమేశ్. ప్రమాదం అనంతరం ఆయన నడచుకుంటూ అంబులెన్స్ ఎక్కిన దృశ్యాలు ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయనకు సంబంధించి మరో వీడియో బయటికొచ్చింది. అందులో ఆయన ప్రమాద స్థలం నుంచి నడుచుకుంటూ వస్తోన్న దృశ్యాలు ఉన్నాయి. విమానం నివాస సముదాయాల మధ్య బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కూలగానే స్థానికులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. కొందరు ప్రమాదం గురించి పోలీసులకు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో తెలుపు రంగు టీషర్ట్ ధరించిన ఓ వ్యక్తి చేతిలో మొబైల్ ఫోన్ పట్టుకుని ప్రమాదం జరిగిన ప్రదేశం నుంచి రోడ్డుపైకి రావడం గమనించారు. ఆయనను చూసి తొలుత వారు షాక్ అయ్యారు. ఆ తర్వాత శరీరంపై గాయాలు చూసి వెంటనే అక్కడి నుంచి తీసుకెళ్లారు. అనంతరం ఆ వ్యక్తి.. ప్రమాదానికి గురైన విమానంలోని ప్రయాణికుడు విశ్వాస్ కుమార్ రమేశ్ అని తెలిసింది. ఘటనాస్థలం నుంచి ఆయన బయటకు వస్తుండగా వెనుక విమానం కాలిపోయిన దృశ్యాలు ఈ వీడియోలో కన్పించగా.. ప్రమాదం కారణంగా అక్కడ భారీ ఎత్తున పొగ అలుముకుంది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్..గుజరాత్‌లోని తన కుటుంబాన్ని కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11-ఏ సీటులో ఆయన కూర్చున్నారు. విమానం కూలగానే తన సీటు విరిగి కింద పడిపోయిందని.. అందుకే విమానంలో చెలరేగిన మంటలు తనకు అంటుకోలేదని ఇటీవల తెలిపారు. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నట్టు.. శిథిలాల నుంచి మెల్లగా నడుచు కుంటూ బయటకు వచ్చానని అన్నారు. విశ్వాస్ ఒక్కరే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఇక, విమానం భవనంపై కూలడంతో అందులోని 33 మంది మృతిచెందిన సంగతి తెలిసిందే.

# మిస్సైళ్ల వర్షం

మొదటిపేజీ తరువాయి..

సాధించామని ఇజ్రాయెల్ ప్రకటించింది. రెండు దేశాలు వెంటనే రాజీకి రావాలని మరోసారి పిలుపునిచ్చారు అమెరికా అధ్యక్షుడు ట్రంప్. ఇజ్రాయెల్‌కు సిరియా, జోర్డాన్ లాంటి ముస్లిం దేశాలు కూడా మద్దతిస్తున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంపై పాకిస్తాన్ మాట మార్చింది. ఇజ్రాయెల్‌పై అణుదాడి చేస్తామన్న వార్తలో నిజం లేదని పాకిస్తాన్ ప్రకటించింది. తమ అణ్వాయుధాలను వేరే దేశానికి ఇచ్చే ప్రసక్తే లేదని పాకిస్తాన్ విదేశాంగశాఖ వెల్లడించింది.

తమ గగనతలాన్ని వాడుకోవడానికి ఇజ్రాయెల్‌కు అనుమతి ఇచ్చింది సిరియా ప్రభుత్వం. టెల్‌అవీవ్ లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ క్షిపణి దాడి చేయడం తీవ్ర కలకలం రేపింది. అయితే ఈ దాడిలో స్వల్ప నష్టం మాత్రమే జరిగినట్టు తెలుస్తోంది. ఇరాన్ ఖండాంతర క్షిపణుల ప్రయోగంతో ఇజ్రాయెల్ లోని కీలక నగరాల్లో పెను విధ్వంసం జరిగింది. భారీ అంతస్తుల భవనాలు నేలమట్టమయ్యాయి. ఇరాన్ తాజా క్షిపణి దాడులతో ఇజ్రాయెల్ పౌరులకు తమ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌పై నమ్మకం లేకుండా పోతోంది. ఇజ్రాయెల్ దాడిలో 224 మంది పౌరులు చనిపోయారని ఇరాన్ ప్రభుత్వం ప్రకటించింది. ఇరాన్ దాడిలో 24 మంది ఇజ్రాయెల్ పౌరులు చనిపోయారు.

ఇజ్రాయెల్ మరోసారి టెహ్రాన్‌పై నాలుగు దిక్కుల నుంచి భీకర దాడులు చేసింది. పర్వత ప్రాంతాలపై కూడా బాంబులవర్షం కురిపించింది.

టెల్ అవీవ్ , టెహ్రాన్ మధ్య జరుగుతున్న భీకరపోరును ఆపడానికి ఐక్యరాజ్యసమితి చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. ఇరాన్ క్షిపణులు , డ్రోన్ల ధాటికి ఇజ్రాయెల్ ఐరన్‌డోమ్ పనిచేయకుండా పోయింది. ఇరాన్ దాదాపు 100 ఖండాంతర క్షిపణులను ఇజ్రాయెల్‌పై ప్రయోగించింది. ఫతా-1 , ఫతా-2 , ఖోరం షహర్ , ఇమాద్ లాంటి సూపర్ సోనిక్ క్షిపణులతో ఇరాన్ ఇజ్రాయెల్‌పై దాడి చేసింది. వీటిలో కొన్ని మిస్సైళ్ల రేంజ్ 15000 %-% 18000 కిలోమీటర్ల రేంజ్‌ను కూడా కలిగి ఉన్నాయి. అయితే ఇరాన్ ఈసారి ఐడీఎఫ్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. ఇజ్రాయెల్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ని టార్గెట్ చేసుకుంది. మరోవైపు ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ఆదివారం మీడియాతో మాట్లాడుతూ... ఇరాన్ ఇస్లామిక్ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను తమ అణు కార్యక్రమానికి ముప్పుగా గుర్తించి హత్య చేయడానికి పని చేసిందని ఆరోపించారు. "వారు ఆయనను చంపాలనుకుంటున్నారు. ఆయన నంబర్ వన్ శత్రువు" అని అన్నారు అని ఫాక్స్ న్యూస్ చెప్పుకొచ్చింది.

తాను కూడా ఇప్పుడు హిట్ లిస్ట్‌లో ఉన్నానని అని నెతన్యాహు ఫాక్స్ న్యూస్‌తో అన్నారు. తన దేశం అణు విధ్వంసం ముప్పును ఎదుర్కొంటుందని అందుకే దూకుడుగా వ్యవహరించడం తప్ప వేరే మార్గం లేదని నెతన్యాహు అన్నారు. "మేము ముప్పును ఎదుర్కొంటున్నాము" అని ఆయన అన్నారు. దాడులతో ఇజ్రాయెల్ తనను తాను రక్షించుకోవడమే కాకుండా ప్రపంచాన్ని కూడా రక్షిస్తోందన్నారు. ఇజ్రాయెల్ దాడి ఇరాన్ అణు కార్యకలాపాలను కొంతవరకు వెనక్కి తగ్గేలా చేశాయని నమ్ముతున్నట్టు నెతన్యాహు అన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాలకులతో చర్చలు ఎక్కడా జరగడం లేదని చెప్పుకొచ్చారు. ఇరాన్ ప్రపంచానికి విసురుతున్న అణు, బాలిస్టిక్ క్షిపణి సవాల్‌ను తొలగించడానికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు ఇజ్రాయెల్ సిద్ధంగా ఉందని అన్నారు. ఆపరేషన్ రైజింగ్ లయన్‌గా పిలుచుకునే ఆపరేషన్‌ను "చరిత్రలో గొప్ప సైనిక కార్యకలాపాలలో ఒకటి"గా నెతన్యాహు అభివర్ణించారు. ఇరాన్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.... ఇజ్రాయెల్‌ను నాశనం చేస్తామని చాలా కాలంగా బెదిరించిన అదే ఇస్లామిక్ పాలన ద్వారా వారు 50 సంవత్సరాలుగా అణచివేతకు గురవుతున్నారని ఆయన అన్నారు. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న యుద్ధంపై డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్, ఇజ్రాయెల్ ఒక ఒప్పందం కుదుర్చుకోవాలని, అది జరుగుతుందని అమెరికా అధ్యక్షుడు పేర్కొన్నారు. భారత్, పాకిస్తాన్‌తో చేసినట్లుగానే ఇక్కడ కూడా పరిస్థితులు చక్కదిద్దుతాని తెలిపారు. దీని కోసం అమెరికా వాణిజ్య అంశాన్ని తెరపైకి తీసుకురావచ్చని తెలుస్తోంది.

వేర్వేరు దేశాల్లో ఉన్న పరిస్థితులను డొనాల్డ్ ట్రంప్ వివరించారు. సెర్బియా, కొసావో అనేక దశాబ్దాలుగా కొట్టుకుంటున్నాయని ఇది కూడా యుద్ధంగా మారడానికి సిద్ధంగా ఉన్న టైంలో ఆపాను అన్నారు. బైడెన్ మూర□పు నిర్ణయాలతో దీర్ఘకాలిక అవకాశాలను దెబ్బతీశారని, కానీ నేను దానిని మళ్ళీ పరిష్కరిస్తానని ఆయన అన్నారు. నైలు నదిని ప్రభావితం చేస్తున్న భారీ ఆనకట్టపై ఈజిప్ట్, ఇథియోపియా మధ్య పోరాటం కూడా తన జోక్యంతో ఆగిపోయిందని అన్నారు. అలానే ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య త్వరలో శాంతి నెలకొంటుందని ట్రంప్ అన్నారు. ఇరాన్ ఇజ్రాయెల్ యుద్ధం విషయంలో చాలా చర్చలు జరుగుతున్నాయని అన్నారు. చాలా చేస్తాన్నట్టు చెప్పుకొచ్చారు. అయినా సరే దేనికీ క్రెడిట్ తీసుకోను అంటూ తెలిపారు. కాగా ఈ దాడిలో ఒక క్షిపణి అమెరికా రాయబార కార్యాలయాన్ని స్వల్పంగా తాకింది. తమ కార్యాలయం స్వల్పంగా దెబ్బతిన్నట్లు జెరూసలేంలోని అమెరికా రాయబారి మైక్ హుక్కబీ తెలిపారు. అయితే ఇరాన్ దాడిలో నష్టం పెద్దగా జరగలేదని, ఎవరికీ గాయాలు కాలేదని ఎంబసీ తెలిపింది. ఈ ఘటన తర్వాత ఇజ్రాయెల్‌లోని అమెరికా రాయబార కార్యాలయాన్ని అధికారికంగా మూసివేశారు. ఇజ్రాయెల్‌లో ఏడు లక్షల మంది అమెరికా పౌరులు నివసిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వారు ఎంబసీ వెబ్‌సైట్‌లో సమాచారం ఇవ్వాలని మైక్ హుక్కబీ సూచించారు. తమ ఉద్యోగులను సురక్షిత ప్రదేశానికి పంపినట్లు సోషల్ మీడియాలో తెలిపారు.



## నేటినుంచే రైతుభరోసా

మొదటిపేజీ తరువాయి..

ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా రైతులందరికీ ఒకే విడుతలో రైతు భరోసా సొమ్ము జమ చేస్తామని చెప్పారు. మంత్రులంతా గ్రామాల బాట పట్టాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ బలంగా ఉన్న జిల్లాల్లో స్థానిక మంత్రులు, ఇన్ చార్జి మంత్రులు కోఆర్డినేట్ చేసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ నెల చివరి వరకు ప్రభుత్వ పథకాల పై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఇదిలావుంటే రైతు భరోసా నిధులను రేవంత్ ప్రభుత్వం ఇవాళ(సోమవారం) విడుదల చేసింది. రైతు నేస్తం వేదిక నుంచి ఆన్‌లైన్ మీట నొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేశారు. 9 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రైతును రాజుగా చేయడమే కాదు.. వ్యవసాయాన్ని పండుగ చేస్తామని ఉద్ఘాటించారు. రైతు భరోసా వేయగానే విస్తృత ప్రచారం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎన్ని కష్టాలు ఎదురవుతున్నా అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. 18 నెలల్లో రైతాంగం కోసం రూ.లక్ష కోట్లు కేటాయించామని చెప్పుకొచ్చారు. రుణమాఫీ చేయకుండా రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు



చేస్తున్నామని స్పష్టం చేశారు. రుణమాఫీపై ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రైతుల పేరుతో నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. వరి సాగు వేస్తే ఉరి వేసుకోవాల్సిందేనని మాజీ సీఎం కేసీఆర్ గతంలో చెప్పారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు రైతు పండించిన చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజాప్రతినిధులు గెలవాలంటే రైతన్నల ఆశీర్వాదం తప్పనిసరిగా ఉండాల్సిందేనని.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అన్నదాతల అందరి ఖాతాల్లో తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా డబ్బు మొత్తం జమ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు పంట పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా వేస్తామని అన్నారు. రైతుల కోసం ప్రతి సంవత్సరం రూ. 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్, వ్యవసాయానికి విడదీయరాని అనుబంధం ఉందని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్ల పంట పరిహారం గురించి ఎందుకు పట్టించుకోలేదని మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించారు. మంగళవారం నుంచే రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా వేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఎంత కష్టమైనా వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారని అన్నారు. దేశంలో నంబర్‌వన్‌గా తెలంగాణ రైతులను నిలిపే బాధ్యతను రేవంత్ సర్కార్ తీసుకుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు



మొదటిపేజీ తరువాయి..

తర్వాత తొలిసారి బీసీ జనాభా సేకరణ జరుగుతోందని పేర్కొన్నారు. జనగణనలో వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. మోదీ 11 ఏళ్ల పాలనపై బీజేపీ చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు విశేషంగా స్పందిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం సమయం తీసుకుంటోందని చెప్పారు. ఇప్పటికే ఎన్నికలు ఆలస్యం అయ్యాయని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో జరగాలే కానీ తూతూ మంత్రంగా కాకూడదని హితవు పలికారు. అన్ని స్థానాల్లో బీజేపీ స్వతంత్రంగా పోటీ చేస్తుందని చెప్పారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హైకోర్టులో బీజేపీ పిటిషన్ వేసిందని, అది పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం సీబీఐకి కేసు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తమ ఫోన్లను ట్యాప్ చేశారన్నది హైకోర్టుకు ఇచ్చిన ప్రభుత్వ నివేదికలో కూడా ఉందని వెల్లడించారు. అలాగే గోదావరి జలాల విషయంపై రాష్ట్రాల మధ్య సంప్రదింపులు జరిపి పరిష్కారం వెతుకుతామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రెండు ప్రభుత్వాలు కలిసి చర్చించుకోవాలన్నది ఆయన అభిప్రాయం. రెండు రాష్ట్రాల ప్రజలు 'మనవారే' అనే భావనతో కలిసి పనిచేయాలన్నారు. కేసీఆర్ గతంలో 'బేసిన్లు లేవు, భేషజాలు లేవు' అని అన్నారని, ఇప్పుడు మాత్రం ఆయనే మౌనంగా ఉన్నారని విమర్శించారు. మూడు టీఎంసీలు పోతున్నా, కేసీఆర్ తన ఫార్మ్‌హౌస్‌లో నిద్రిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలు ఆడుతున్నాయని, ప్రజలు ఈ రెండు పార్టీలను తిరస్కరించారని అన్నారు. ఇక కేసీఆర్ ప్రభుత్వం గతంలో మెడికల్ కాలేజీల కోసం దరఖాస్తు చేయలేదని, మౌలిక వసతుల లోపం కారణంగా కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. కొత్త ప్రభుత్వంపైనా ఇదే పరిస్థితి కొనసాగుతోందని విమర్శించారు. ఇక తాజాగా రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఆయన పార్టీ కార్యకర్త. పార్టీ కోసం త్యాగాలు చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. అయినా, ఆయన చెప్పిన మాటలపై పార్టీ లోపల చర్చిస్తామని చెప్పారు. చివరిగా హింస ద్వారా మార్పు రాదని, ఆయుధాలను వదిలి పెట్టి శాంతి మార్గాన్ని అనుసరించాలని మావోలను కోరారు. ప్రజాస్వామ్యంలో మార్పు హింసతో కాదు, చర్చతో సాధ్యమవుతుందని అన్నారు.

## వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే కెటిఆర్‌పై కేసులు

హైదరాబాద్,జూన్16(సాక్ష్యం): రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను, చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న కేటీఆర్‌పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి 18 నెలల పాలనలో కేటీఆర్‌పై 14 కేసులు పెట్టారని ఆరోపించారు. కేటీఆర్ ఏసీబీ విచారణ అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని.. మాట తప్పినందుకు రేవంత్‌రెడ్డిపై కేసు పెట్టాలన్నారు. దేవుళ్లపై ఒట్టు పెట్టి మాట తప్పిన నిన్ను ఏం చేయాలి రేవంత్ రెడ్డి అని నిలదీశారు. కేటీఆర్ ఈ రాష్ట్ర గౌరవాన్ని పెంచే విధంగా.. భారతదేశంలో అనేక రాష్ట్రాలు ఈ ఫార్ములా రేసింగ్ కోసం పోటీపడుతుంటే తన శక్తియుక్తులను ఉపయోగించి హైదరాబాద్‌కు ఫార్ములా-ఈ రేసును తీసుకువచ్చారన్నారు. రేవంత్ రెడ్డి మాత్రం ఏ రాష్ట్రం కూడా అందాల పోటీలు నిర్వహించమని తేల్చిచెబితే.. తెలంగాణలో నిర్వహించి ఈ దేశ పరువు, రాష్ట్ర పరువు తీశాడని విమర్శించారు. అందరూ కావాలన్న ఈ కార్ రేసింగ్‌ను తెచ్చి రాష్ట్ర గౌరవం పెంచింది బీఆర్ఎస్ ప్రభుత్వమని.. ఎవరూ ముందుకు రాని అందాల పోటీలు నిర్వహించి పరువు తీసింది రేవంత్ రెడ్డి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలి కాబట్టి కేటీఆర్‌పై తప్పుడు కేసులు పెట్టి చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పాలనలో తుమ్మినా, దగ్గినా కేసులు పెడుతున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కమిషన్లను ఎత్తిచూపితే కేసులు, లఘుచర్ల రైతులకు బేడీలేస్తే కేసులు, ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. ఎన్ని కేసులు పెట్టినా కేటీఆర్ ఒక వ్యక్తి కాదు శక్తి అని.. లక్షలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, కుటుంబ సభ్యుల అండ ఉన్న కేటీఆర్‌ని ముట్టుకుంటే భస్మం అయిపోతారు తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు. ఇదిలావుంటే మాజీ మంత్రి హరీష్ రావు అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్యం కారణంగా బేగంపేట సన్ షైన్ కిమ్స్ ఆసుపత్రిలో చేరారు. వైరల్ ఫీవర్ వలన ఆయన ఆసుపత్రిలో చేరినట్లు సమాచారం. కేటీఆర్ ఏసీబీ విచారణ నేపథ్యంలో హరీష్ ఉదయం నుంచి సాయంత్రం వరకు తెలంగాణ భవన్‌లోనే ఉన్నారు. అక్కడే అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. దీంతో ఆయన్ని ఆస్పత్రికి తీసుకెళ్లారు.

**నివారా హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** nivara

నమోదిత కార్యాలయం: నం. 22, 23, 24, 251101/3, 3వ అంతస్తు BNR కాంప్లెక్స్, శ్రీ రామ లేఅవుట్, RBI లేఅవుట్ ఎదురుగా, రామయ్య గార్డెన్, JP నగర్ 7వ ఫేజ్, బెంగళూరు, కర్ణాటక - 560078

**అనుబంధం IV, [నియమం 8 (1) చూడండి], స్వాధీనం నోటీసు, (స్థిరాస్తికోసం)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద కింద నివారా హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని నిబంధన 3 తో చదవబడిన సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతను **(1) శ్రీమతి సట్ల శ్రీలత,** మరియు సహ-రుణగ్రహీత & గ్యారంటర్‌లు **(2) శ్రీ సట్ల సాయిసనాథ్, (3) శ్రీ సట్ల శ్రీకిరణ్,** అందరూ 1 నుండి 3 వరకు నివాసం : H.No.19 9 266 2 A 1 నందికుంట రంగశాయిపేట, ఖిలా వరంగల్ తెలంగాణ, కాపులకన్‌పర్తి, వరంగల్, ఆంధ్ర ప్రదేశ్-506005, **(4) శ్రీ మునుకుంట్ల ప్రశాంత్,** ఇం.నం. 19 9 253, రంగశాయిపేట, నందికుంట, వరంగల్, రంగశాయిపేట, వరంగల్, ఆంధ్రప్రదేశ్-630012 నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని **రూ.6,03,074/- (రూపాయలు ఆరు లక్షల మూడు వేల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే)** నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు (అరవై రోజులు) తిరిగి చెల్లించాల్సిందిగా కోరుతూ 19.12.2024 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

రుణగ్రహీత / సహ-రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో చదవబడిన చట్టంలోని సబ్-సెక్షన్ (4) కింద దిగువ సంతకందారుకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, క్రింద వివరించిన ఆస్తిని **జూన్ 11, 2025 తేదీన** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు, సహ-రుణగ్రహీతలకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది.

ముఖ్యంగా రుణగ్రహీత / సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు నివారా హెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క **రు.6,03,0741- (రూపాయలు ఆరు లక్షల మూడు వేల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ & ఛార్జీలకు లోబడి ఉంటాయి.

సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత / సహ-రుణగ్రహీత దృష్టి సారించాల్సిందిగా కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ:**

**తనఖా పెట్టబడిన స్థిరాస్తి**

**షెడ్యూల్ ఆస్తి**

వరంగల్ నగరం & జిల్లాలోని **రంగశాయిపేటలోని నందికుంట** మరియు గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ వరంగల్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు వరంగల్ (కోట)లోని జాయింట్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం యొక్క అధికార పరిదిలోని **225.00 చదరపు గజాల** (లేదా) 188.12 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న GWMC ఇంటి స్థలం **19-9- 26612/A/1** ఓపెన్ ప్లేస్ ఆస్తితో ఉన్న ప్రస్తుత RCC రూఫ్ హౌస్, RCC ప్లింత్ ఏరియా 631.00 చదరపు అడుగులతో సహా మరియు కింది **సరిహద్దులు: ఉత్తరం:** ఎన్. సరిత యొక్క ఇంటి నం.19-9-266/2/8, **దక్షిణం:** ఎన్. మాధవి మరియు పి. కాంతయ్య యొక్క ఇల్లు మరియు ఓపెన్ ప్లేస్, **తూర్పు:** కె. సమ్మయ్య ఓపెన్ ప్లేస్, పడమర: 30'-0" వెడల్పు రోడ్డు.

ప్రదేశం: వరంగల్
తేదీ: 11.06.2025

సం/-, అధీకృత అధికారి,
నివారా హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

earc

**ఎన్‌కోర్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ (ఎన్‌కోర్ ARC)**

[EARC-Bank-029-Trust] యొక్క ట్రస్టీగా దాని సామర్థ్యంలో వ్యవహరిస్తోంది

ఎన్‌కోర్ ARC కార్పొరేట్ ఆఫీస్ చిరునామా: 5వ అంతస్తు, ప్లాట్ నం. 137, సెక్టార్ 44, గురుగ్రామ్ -122002, హర్యానా

**స్వాధీనతా నోటీసు**

ఎన్‌కోర్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ ("ఎన్‌కోర్ ARC"), EARC- BANK- 029- ట్రస్ట్ యొక్క ట్రస్టీ హెూదాలో పనిచేస్తూ, 14-12-2023 నాటి అసైన్‌మెంట్ ఒప్పందం ద్వారా, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI యాక్ట్, 2002) లోని సెక్షన్ 5 కింద బ్యాంకు ద్వారా **దుర్గం శ్రీనివాసు** ఆర్థిక ఆస్తులలో, **మణప్పురం హెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్** (MHFC) యొక్క అన్ని హక్కులు, టైటిల్ మరియు ఆసక్తులను పొందింది.

మరియు, దిగువ సంతకందారు SARFAESI చట్టం, 2002 ప్రకారం ఎన్‌కోర్ ARC యొక్క అధీకృత అధికారిగా, SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(12) కింద సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (నియమాలు)లోని రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, **16-11-2021న** డిమాండ్ నోటీసు జారీ చేస్తూ, రుణగ్రహీత **దుర్గమ్ శ్రీనివాసులు, దుర్గమ్ మమత (సహ-రుణగ్రహీత) మరియు అమరాజు హరిష్ (గ్యారంటర్)** నోటీసులో పేర్కొన్న **రూ. 2,52,332/- (రూపాయలు రెండు లక్షల యాభై రెండు వేల మూడు వందల ముప్పై రెండు మాత్రమే)** 15-11-2021 నాటికి కాంట్రాక్టు రేటు ప్రకారం అదనపు వడ్డీ, యాదృచ్ఛిక ఖర్చులు మరియు వ్యయాలను 16-11-2021, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోరడం జరిగింది.

రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, ఎన్‌కోర్ ARC యొక్క అధీకృత అధికారి అయిన క్రింద సంతకం చేసిన వ్యక్తి రుణగ్రహీత/హామీదారు/తనఖాదారునికి మరియు ప్రజలకు 12.06.2025న SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) కింద తనకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, 2002లోని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలలోని రూల్ 8తో చదవడం ద్వారా నోటీసు ఇవ్వబడుతుంది.

రుణగ్రహీత/హామీదారు/తనఖాదారునికి మరియు సాధారణంగా ప్రజలకు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు ఎన్‌కోర్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ రూ. రూ. 2,59,279 /- (రూపాయలు రెండు లక్షల యాభై తొమ్మిది వేల రెండు వందల డెబ్బై తొమ్మిది మాత్రమే) 09-05-2025 నాటికి మరియు 10-05-2025 నుండి అమలులో ఒప్పంద రేటు ప్రకారం వడ్డీ, యాదృచ్ఛిక ఖర్చులు మరియు వ్యయాలకి లోబడి ఉంటాయి.

సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను రుణగ్రహీత పరిగణనలోకి తీసుకోవాలి.

**షెడ్యూల్**

**స్థిరాస్తి వివరణ**

ఇల్లు బేరింగ్ నెం: 1-2/2, 181.07 చ.గజాలు., ఆసిఫ్‌నగర్ (బావుపేట్) కొత్తపల్లి (హెచ్) గ్రామం, ఆసిఫ్‌నగర్ (బావుపేట్) గ్రామం, గంగాధర సబ్-రిజిస్ట్రేషన్ కార్యాలయం మరియు కరీంనగర్ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్, పిన్ కోడ్ -505 401.

ఆస్తి సరిహద్దులు: **తూర్పు:** దుర్గం తిరుపతి మరియు పిల్లి పర్శరాములు ఇల్లు, **దక్షిణం:** సార్ గంగయ్య ఇల్లు, **పశ్చిమం:** దుర్గం మల్లేశం ఇల్లు, **ఉత్తరం:** 24 అడుగుల వెడల్పు రోడ్డు.

సం/-
కె. లోకేష్ కుమార్
అధీకృత అధికారి
ఎన్‌కోర్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.

తేదీ: 17.06.2025
స్థలం: కరీంనగర్

# కార్యకర్తలే పార్టీకి శ్రీరామరక్షా

## ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ జూన్ 16 (సాక్ష్యం)

కార్యకర్తలే పార్టీకి శ్రీరామ రక్ష అని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ద్వారాకుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్





నాయకుడు పాలకి అర్జున్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించి మాట్లాడారు. పాలకి అర్జున్ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. ద్వారాకుంట కు రెండుసార్లు సర్పంచ్ గా, రెండుసార్లు ఎంపీటీసీ గా సేవాలందించినట్లు తెలిపారు. గ్రామానికి చేసిన సేవలకు గుర్తుగా అర్జున్ విగ్రహాన్ని ఆవిష్కరించారు . అర్జున్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ముందుగా గ్రామంలోని పల్లె దవకానను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మండల పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇర్లా సీతారామ రెడ్డి, చిమిర్యాల పిఏసిఎస్ చైర్మన్ కొత్త రఘుపతి, మాజీ సర్పంచ్ గద్దల వెంకటేశ్వర్లు పాలకి సురేష్ నాగేంద్ర హనుమంతరావు పత్తిపాక వెంకటేశ్వర్లు ఏసుబ్ తదితరులు పాల్గొన్నారు.

# చిమిర్యాల గ్రామ నూతన గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి

కోదాడ జూన్ 16: (సాక్ష్యం)

మండల పరిధిలోని చిమిర్యాల గ్రామపంచాయతీ కార్యాలయం ఎన్ ఆర్ జి ఎస్ నిధులు 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామాల్లో శిధిలావస్థకు చేరిన గ్రామపంచాయతీ కార్యాలయాలను తొలగించి నూతన కార్యాలయాలు నిర్మిస్తున్నట్లు ఆమె తెలిపారు. అభివృద్ధికి





ఎక్కడా వెనకాడేది లేదని గ్రామాలలో నాయకులు అడిగినంత నిధుల తో అభివృద్ధి చేస్తున్నామని ఆమె అన్నారు. స్థానిక ఎన్నికల్లో పూర్తిస్థాయిలో పూర్తిస్థానాలను కైవసం చేసుకుంటామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు నాయకులు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయం చైర్మన్ వంగవీటి రామారావు మండల పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి మండల ఉపాధ్యక్షుడు ఇర్ల సీతారాం రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ కొత్త రఘుపతి, సీనియర్ నాయకులు కొత్త గురవయ్య, మాజీ సర్పంచ్ కొండా శైలజ, వీర ప్రసాద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కె సి గుప్తా సేవలు మరువలేనివి

## వాసవి క్లబ్ ల ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుళ్ళ రామకృష్ణ

కోదాడ జూన్ 16 (సాక్ష్యం )

వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో కోదాడ లోని కె సి గుప్తా విగ్రహానికి వాసవి క్లబ్ ల ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుళ్ల రామకృష్ణ ,వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు లు పూల మాల వేసి నివాళులు అర్పించారు. వాసవి క్లబ్ సెక్రెటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఐ ఈ సీ వంగవీటి వెంకట గురుమూర్తి,ఆర్ సి బెలిదే భరత్ కుమార్, ఐపీసి లు జగిని ప్రసాద్, చల్లా విజయ శేఖర్, వంగవీటి లోకేష్, డి ఐ చల్లా లక్ష్మీనరసయ్య, డిపిఓ ఇమ్మడి సతీష్ బాబు,జడ్ సి వంగవీటి నాగరాజు,ఆర్ యస్ బోనాల సైదారావు,ఉపాధ్యక్షులు చిత్తలూరి బాస్కర్, గుడుగుంట్ల సాయి,ఆర్య వైశ్య నాయకులు రాయపూడి వెంకటనారాయణ, చల్లా అశోక్ పాల్గొన్నారు.



# రక్తదాత సుఖీభవ అవార్డు అందుకున్న స్విమ్మర్ రాజు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

వరంగల్ పోలీస్ కానిస్టేబుల్, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు)రక్తదాత సుఖీభవ అవార్డు- 2025 అందుకున్నారు.

ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా 15 జూన్, 2025 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా టౌన్ హాల్ నందు పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ - నెల్లూరు వ్యవస్థాపక అధ్యక్షులు కె. మురళి మోహన్ రాజు ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో అత్యధికంగా రక్తదానం చేసిన వారికి, రక్తదానం పై అవగాహన కల్పిస్తూ, అత్యధికంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన రక్తదాతలకు " రక్తదాత సుఖీభవ అవార్డు - 2025 పేరుతో అవార్డులు అందజేశారు. కాగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో, వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ ఏ.ఆర్ 2009 బ్యాచ్ (వరంగల్ సిటీ గార్డ్)లో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా, ఖానాపురం మండలం, రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి - రమనీల దంపతుల పెద్ద కుమారుడు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు)రక్తదాత సుఖీభవ అవార్డు 2025 అందుకున్నారు. ఈసందర్భంగా అవార్డు గ్రహిత రాజు మాట్లాడుతూ 2005వ సంవత్సరం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఖానాపురం లో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ చదువుకుంటున్న రోజులలో తేదీ. ఆగష్టు 28 2005 రోజున ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్ లో మొట్ట మొదటి సారి రక్తదానం చేయడం జరిగిందన్నారు. రక్తం దొరకకుండా ఎవరు ఇబ్బంది పడొద్దు. ఎవరు కూడా రక్తం దొరకకుండా చనిపోకూడదు అనే ముఖ్య ఉద్దేశంతో " రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ" నేను ఈ రక్తదాన చైతన్య కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది. 2005 సంవత్సరం నుండి నేను ఇప్పటి వరకు 37సార్లు (ఓ పాజిటివ్) రక్తదానం చేయడం జరిగింది. 2005 సంవత్సరం నుండి యువతకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా నేను 5 రాష్ట్రాలు (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, హర్యానా) రాష్ట్రాలలో (వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా) 1,00,000 మందికి పైగా యువత కు రక్తదానం పై అవగాహన కల్పించడం జరిగింది. గత 20 సంవత్సరాలుగా వివిధ



అత్యవసర సమయంలో ఉన్నవారికి 18,154 మందికి, రక్తదాతల సహకారంతో ఉచితంగా రక్తాన్ని అందించడం జరిగింది. అత్యవసర సమయంలో ఉన్న వారికోసం మరియు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇప్పటి వరకు 71 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. కరోన (కోవిడ్ - 19) అత్యవసర సమయంలో ప్లాస్మాదానం పై అవగాహన కల్పించి 235 మందికి ప్లాస్మా అందించడం జరిగింది. .ఇందులో భాగంగా రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ గత 20 సంవత్సరాలుగా రక్తదానం పై యువతకు అవగాహన కల్పిస్తున్న వరంగల్ పోలీస్ కానిస్టేబుల్, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) అవార్డుకి ఎంపిక అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇచ్చిన అందే శ్రీనివాసులు, షేక్ రియాజ్ భాష, కరెస్పాండెంట్ చిల్లర శశిధర్, లయన్ డాక్టర్ ఎస్.రామచంద్రరావు, డాక్టర్ నటరాజన్, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె. మురళి మోహన్ రాజు చేతుల మీదుగా "రక్తదాత సుఖీభవ అవార్డు - 2025" శాలువా, పూలమాల, మొమెంటో, కిరీటదారణతో ఘనంగా సత్కరించారు. ఈ అవార్డును రక్తదాతలకు అంకితం అందిస్తూ, అదేవిధంగా ఈ సందర్భంగా నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ నన్ను ప్రోత్సహిస్తున్న నా యొక్క కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, వరంగల్ పోలీస్ శాఖకు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులకు, రక్తదాతలకు నా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# 200 కోట్ల బడ్జెట్ తో 30 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు కావడం సంతోషంగా ఉంది

## ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 16 (సాక్ష్యం న్యూస్):

మహబూబాబాద్ పట్టణ కేంద్రం లో ఉన్న



ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజ్, ప్రభుత్వ డిగ్రీ కాలేజలను పర్యటించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళీ నాయక్ అనంతరంవిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహబూబాబాద్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని మౌలిక సదుపాయాలు కల్పించాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరడం జరిగింది.

పోరాటాల గడ్డ మానుకోట పై ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరాము. ఇక్కడ బాలికల పాఠశాల తో పాటు,జూనియర్ కలశాల , బాలుర పాఠశాల తో పాటు,జూనియర్ కలశాల మొత్తంగా కలిపి ఇంటిగ్రేటెడ్ గా ఏర్పాటు చేయాలి. అంతేకాకుండా కాంపిటేషన్ అంటూ పోటీ ప్రపంచంలో ఉన్న నేపథ్యంలో క్రీడలకు ప్రాధాన్యత గత ప్రభుత్వం ఇవ్వడం లేదు. ప్రభుత్వం అలా



కాకుండా పాఠశాల స్థాయిలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి అని కోరిన నేపథ్యంలో ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. తక్షణ నిధుల కింద 40 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేశారు. 2003 లో స్థానిక శాసన సభ సభ్యుడిగా వేం నరేందర్ ప్రస్తుతం ముఖ్యమంత్రి సలహాదారుగా ఉన్న నేపథ్యంలో ఇక్కడ పరిస్థితులు ఆయనకు వివరించగానే భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని నిధుల మంజూరు కావడానికి ప్రత్యేక చొరవ చూపించారు.

బాలికల పాఠశాల తో పాటు,జూనియర్ కలశాల , బాలుర పాఠశాల తో పాటు,జూనియర్ కలశాల ఏర్పాటు చేయాలి అని నిర్ణయించము. చాలా వరకు 5 వ తరగతి ముగిసిన తర్వాత వేరే ప్రాంతానికీ వెళ్ళలేక ,తల్లితండ్రులు కూలీలు అయిన నేపథ్యంలో డ్రాప్ ఔట్ శాతం 20% వరకు ఉంది అని అనేక నివేదికలో చూశాం. అలా జరగకుండా ఎడ్యుకేషన్ తో పాటు క్రీడలను కూడా ప్రోత్సహించాలి ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో ఇక్కడ పాఠశాల ఏర్పాటు చేయబోతున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పట్టణ నాయకులు , ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఇల్లు సహకారం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి, కృతజ్ఞతలు: ఎమ్మెల్యే మురళీ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 16 (సాక్ష్యం న్యూస్):



మహబూబాబాద్ మండలం, పర్వతగిరి గ్రామ,సొమ్ల తండాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ . అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారుల ఇళ్లకు పూజ కార్యక్రమం చేసి,పనులను ప్రారంభించారు.నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్థితిగతులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే డా మురళీ నాయక్ .ఎన్నో ఏళ్లుగా అద్దె గృహాల్లో ఉంటున్న మాకు సొంత ఇల్లు సహకారం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి,ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపి తమ కృతజ్ఞత చాటుకోన్నారు. గత ప్రభుత్వాలు పట్టించుకోని పేదలకు న్యాయం చేయడం మా లక్ష్యమని,ఇల్లు లేని నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కల సాకారం కావాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. గతంలో ఎన్నో వాగ్దానాలు చేశారుగానీ, అమలు చేయలేదు. కానీ ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిజమైన సంక్షేమ పాలన అమలవుతోంది అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అనేక పథకాల అమలుకు ముందుకు సాగుతోందన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి నాణ్యమైన, పక్కా ఇళ్లు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇళ్లను మంజూరు చేసి ప్రతి అర్హుడికి ఇళ్లు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారుల దగ్గర డబ్బులు వసూలు



చేశారని తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వెల్ నెస్ సెంటర్ లో మందుల కొరత

## ఇబ్బందులు పడుతున్న బాధితులు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి ఆవరణలో ఉన్న వెల్ నెస్ సెంటర్ లో మందుల కొరత తో వివిధ ఆరోగ్య సమస్యతో వచ్చే ఉద్యోగస్థులు,పాత్రికేయులు కుటుంబాల బాధితులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం - వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగులు మరియు




పాత్రికేయుల ఆరోగ్య పథకం లో భాగంగా గత ఆరు సంవత్సరాల క్రితం కుమార్ పల్లి జంక్షన్ లోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలోని భవనం లో అన్ని ఏర్పాట్లు చేసి ప్రారంభించారు. ప్రారంభసమయమయంలో వివిధ రంగాల్లోని పది మంది వైద్యనిపుణులు ఏర్పాటు చేయటంతో పాటు సిబ్బందిని సమకూర్చారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలలోని ఉద్యోగస్తులు వివిధ ఆరోగ్య సమస్యలపై ప్రతి రోజు డాక్టర్ ఓ. పి కోసం రెండు వందల మంది వస్తున్న వెల్ నెస్ సెంటర్ ఉదయం పది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగుతుంది. ఇక్కడ పరీక్షించు కొన్న వారికి డాక్టర్ రాసిన మందులు అందుబాటులో లేక పోవడం తో వచ్చిన బాధితులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా లోని వివిధ ప్రాంతాలనుండి వచ్చే ఉద్యోగస్తులకు వైద్య సేవలు దొరికిన మందులు అందుబాటులో లేని విషయం నిర్వహణ అధికారిని సంప్రదిస్తే అందుబాటులో ఉన్న మందులను మాత్రమ ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరుగుతుందని చెబుతున్నారు. అందుబాటులో లేని మందులను ప్రయివేటు మెడికల్ షాప్ లో కొనుగోలు చేసుకోవాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రతి నెల రావలసిన మందులు ప్రభుత్వ గోదాముల నుండి రాకపోవడం సంబధిత కాంట్రాక్టర్ మందులను సరఫరా చేయక పోవడం కారణంగా వెల్ నెస్ సెంటర్ కు మందులు సరఫరా కావడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రం లో హైద్రాబాద్ తరువాత హన్మకొండలో ఏర్పాటు చేసిన వెల్ నెస్ సెంటర్ ల పై రాష్ట్ర ప్రభుత్వం పట్టించు కోకా పోవడం తో ఉద్యోగులు పాత్రికేయుల కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు.ఇప్పటికైన వెల్ నెస్ సెంటర్ కు వైద్య నిపుణులతో పాటు సరిపడ మందులను అందుబాటులో ఉంచాలని పలువురు కోరుతున్నారు.

# విద్యార్థులకు నీటి సమస్య తీర్చిన ఎలకంటి వినోద్!!

సాక్ష్యం న్యూస్,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని గుండ్లపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మరియు అంగన్వాడి పాఠశాలలో నీటి సమస్య ఉందని, ప్రభుత్వ పాఠశాల టీచర్లు అంగన్వాడీ టీచెర్ నీటి సమస్య ఉందని ఎలకంటి వినోద్ దృష్టికి తీసుకువెళ్లారు. వారి కోరిక మేరకు సొంత డబ్బులతో కేబుల్, మరియు మోటార్ ను బాగు చేయించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల టీచర్లు, గ్రామస్తులు నేల కంటి వినోద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పనూతల దత్తు, మస్కూరి సత్యనారాయణ, గడ్డం సతీష్, పాఠశాల చైర్మన్ తాటి శ్రీనివాస్, సూరారం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ యాకయ్య ఆకస్మిక మరణం పేదల పోరాటాలకు తీరనిలోటు

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట జూన్ 16(సాక్ష్యం న్యూస్ ) :

ఎంసిపిఐ(యు) డివిజన్ కమిటీ సభ్యుడు పట్టణ నాయకుడు కామ్రేడ్ కుక్కల యాకయ్య ఆకస్మిక మరణం పేద ప్రజల ఉద్యమాలకు తీరని లోటని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు.



నర్సంపేట పట్టణంలోని జ్యోతిబసు నగర్ లో అమరజీవి కామ్రేడ్ కుక్కల యాకయ్య అనారోగ్యంతో ఆకస్మికంగా ఆయన స్వగృహంలో చనిపోగా ఆయన మృతదేహాన్ని సందర్శించి పార్టీ ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈసందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ కుక్కల యాకయ్య పార్టీ డివిజన్ కమిటీ సభ్యుడిగా నర్సంపేట పట్టణ నాయకుడిగా పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం గుడిసె వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎర్ర జెండా పట్టి నిరంతరం పరితపించి పోరాడిన నిస్వార్థ జీవి అని ఆయన లేని లోటు పార్టీకి ప్రజా ఉద్యమాలకు ఎనలేని లోటని ఆయన ఆశయ సాధనకు కష్టజీవుల సమస్యల పరిష్కారానికి సమ సమాజ స్థాపనకు ప్రతి కార్యకర్త సభ్యుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అమరజీవి కామ్రేడ్ కుక్కల యాకయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన మృతి సంతాపంగా మౌనం పాటించి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబూరావు వంగల రాగసుధ యుపిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు ఎండి మాశూక్ డివిజన్ కమిటీ సభ్యులు మోటం సురేష్ బండారి మల్లేశం జ్యోతిబస్ నగర్ కాలనీవాసులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కట్ట మరమ్మత్తు పనులను పరిశీలించిన

### మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 16 (సాక్ష్యంన్యూస్)

మహబూబాబాద్ మండల కేంద్రంలో ఉన్న అయోధ్య గ్రామ చెరువు కట్ట మొన్న కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో చెరువుకు గండి పడి





చెరువు కట్ట పూర్తిగా ధ్వంసం అయింది. దీంతో చుట్టుపక్కల ఉన్న పొలాలలోకి మట్టి చేరి తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అంతేకాకుండా వర్షాకాలం ఆరంభమై తొలకరి జల్లులు కురుస్తున్నయి కావున ఎమ్మెల్యే ప్రత్యేకంగా అయోధ్య గ్రామానికి చెందిన చెరువు కట్ట వద్దకు వెళ్లి దాని మరమ్మతు పనులు ఏ దశకు వచ్చాయి అని పరిశీలించారు అక్కడున్న అధికారులకు ఎమ్మెల్యే వర్షాకాలం వరదల వల్ల మరల ఎలాంటి ఇబ్బందులు పడకూడదు చెరువు కట్ట పనులు త్వరగా పూర్తిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాలకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ శ్మశాన వాటిక సమస్యలపై జోనల్ కమిషనర్ ను కలిసిన కార్పొరేటర్

కూకట్పల్లి, బొల్లారం జూన్ 16 (సాక్ష్యం న్యూస్):

బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ కుకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ఐఏఎస్ ను కలసి, బొల్లారం133వ డివిజన్‌లోని హిందూ శ్మశాన వాటిక (స్మశానం) కు సంబంధించిన వివిధ సమస్యలపై సమగ్రంగా చర్చించిన స్మశాన వాటిక కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు.సమస్యలన్నింటినీ వివరంగా విన్న జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి బొల్లారం శ్మశాన వాటిక కమిటీ సభ్యులు హాజరయ్యారు.



## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జూన్ 14 (సాక్ష్యం న్యూస్):

ప్రజావాణి ద్వారా వచ్చిన



దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల, రెవెన్యు అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారీ లతోకలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఎలేంద్ర తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని తనకు ఉన్న ఇంటి స్థలంలో గ్రీన్ మ్యాట్ వేసుకొని ఉంటున్నాని తనకు ఇంతకుముందే ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినదని ఆన్ లైన్ లో చూపిస్తుందని నాకు ఎటువంటి మంజూరు కాలేదని దయచేసి నా పరిస్థితిని అర్థం చేసుకొని నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. నెల్లికుదురు మండలం నరసింహులగూడెం గ్రామానికి చెందిన బండారి ఉప్పలయ్య మరికొంత మంది రైతులు గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు చెరువు గండ్లు పది తూము కోరారు. గార్ల మండలం చిన్నకిష్టాపురం గ్రామానికి చెందిన జ్యోతి తనకు ఉండడానికి ఇల్లు లేదని దగ్గరలో ఉన్న మత్తడి పూర్తిగా తెగిపోవడంతో దాని క్రింద ఉన్న మా పొలాలలో ఇసుక మేటలు ఏర్పడ్డాయి.



ఇంతకు ముందు ఎన్ని మార్లు దరఖాస్తులు ఇచ్చునా ఫలితం లేదని, ఇప్పటికైనా అట్టి ఇసుక మేటలు తొలగించి మత్తడి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. మహబూబాబాద్ మండలం ఆమన్ గల్ గ్రామ శివారు గుండాలగడ్డ తండా వాసులు తాము తండా లో మంచినీటి కోసం ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసుకున్న చేతి పంపును, డ్రైనేజీని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి ఇంటినిర్మాణం చేపట్టి తండా వాసులకు ఇబ్బందులు కలగచేస్తున్నారని, దాని వల్ల తండా వాసులకు ఇబ్బందులు కలుగుతున్నాయని చేతిపంపు, డ్రైనేజీ యదాస్థితి లో కల్పించి ప్రజల భాదలు తొలగించాలని కోరారు. ఈ విధంగా ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబందించి (97) దరఖాస్తులను వివిధ శాఖ అధికారులకు తగు చర్యలకై ఆదేశించారు. ఈ ప్రజావాణి లో డి.ఆర్.డి.ఓ మధుసూధనరాజు, డి.పి.ఓ హరిప్రసాద్, డి.హెచ్.ఓ మరియన్న, బి.సి సంక్షేమ అధికారి నరసింహస్వామి, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, మైనారిటీ అధికారి శ్రీనివాస రావు, ఎంప్లాయ్ మెంట్ అధికారి రజిత, ఎల్.డి.ఎం సత్యనారాయణ మూర్తి, డి.ఈ.ఓ డాక్టర్ ఎ.రవీందర్,కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్, ఇతర జిల్లా అధికారులు, మండల అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి ఆత్మగౌరవ ప్రతిక సొంత ఇల్లు

### రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ

వరంగల్ ప్రతినిధి 16 జూన్ (సాక్ష్యం న్యూస్ )

పేదవారి ఆత్మగౌరవ ప్రతిక సొంత ఇల్లు అని, వారి కలలను సాకారం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ అన్నారు. సోమవారం వరంగల్ నగరంలోని ఓ సిటీ లోని మంత్రి క్యాంప్ కార్యాలయ ఆవరణలో వరంగల్ తూర్పు నియోజకవర్గం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఉత్తర్వుల జారీ చేసే కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్ , మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావులతో కలిసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లో అందిస్తామని పేదవారికి అందజేయలేదని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రతి నిరుపేద బిడ్డకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేస్తూ, ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందన్నారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో కోట్ల రూపాయలు వెచ్చించి 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధికి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని



తెలిపారు. వరంగల్ తూర్పు నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా అందులో 1659 ఇందిరమ్మ ఇళ్ల ఉత్తర్వుల పత్రాలను లబ్ధిదారులకు ఈరోజు అందజేయడంజరిగిందన్నారు. మిగిలిన అర్హులైన లబ్ధిదారులకు వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే మంజూరు పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. అత్యంత నిరుపేద అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా ప్రభుత్వం పారదర్శకంగా పోర్టల్ ద్వారా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మంజూరి పత్రాలు స్వీకరించిన లబ్ధిదారులు త్వరగా ఇళ్లను నిర్మించుకొని గృహ ప్రవేశానికి ఆహ్వానించాలని మంత్రి కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అన్ని రంగాల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం ముందుకెళ్తున్నామని, పేదల సమస్యలు మానవత దృక్పథంతో అధికారులు పరిశీలించి త్వరితంగా పరిష్కరించాలన్నారు నగరంలో స్లమ్ ప్రాంతాల్లో గుడిసెలు నివసిస్తున్న వారికి పట్టాలు ఇవ్వాలని ఇంచార్జ్ మంత్రిని కోరగా, లేఅవుట్ ప్రతిపాదన సిద్ధం చేయాలని కలెక్టర్లకు ఆదేశించారని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ కలలను సాకారం చేసి ఇందిరమ్మ రాజ్యాన్ని తేవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షా అని అన్నారు. నిరుపేదలు గుడిసెలలో, అద్దెకు ఉంటూ సుదీర్ఘ కాలంగా ఇండ్ల నిర్మాణాలకు వేచి చూస్తున్నారని, వారి కలలను రాష్ట్ర ప్రభుత్వం నిజం చేస్తున్నదని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కార్యక్రమం నిరంతరమని, ఇల్లు రాని నిరుపేదలు నిరుత్సాహపడవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతినిరుపేదకు తప్పనిసరిగా ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి సంక్షేమాన్ని జోడు గుర్రాల ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా ఇల్లు మంజూరు చేస్తామని, పథకం అమలులో ఎటువంటి అవినీతికి తావు లేకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ ఇల్లు నిర్మించుకోవాలని, విడతల వారీగా మూడు విడతల్లో లబ్ధిదారుని ఖాతాలో నేరుగా 5 లక్షల రూపాయలు జమ అవుతాయని తెలిపారు. నిర్మాణానికి అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. లబ్ధిదారుల కేవలం రవాణా చార్జీలు మాత్రమే భరించాల్సి ఉంటుందన్నారు. ఇది నిర్మాణ వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తూ ఉందని, తద్వారా ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. ఇంచార్జ్ మంత్రి, మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు వరంగల్ నగరంలో స్లంఏరియాస్ లో ఉన్న గుడిసె వాసులకు ఇండ్ల పట్టాల మంజూరు నేపథ్యంలో లేఅవుట్ చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటిస్తూ లబ్ధిదారులు త్వరగా గృహాలను నిర్మించుకోవాలని సూచించారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రతి పేదవానికి ఇల్లు మంజూరయ్యేలా కృషి చేస్తామన్నారు. వరంగల్ పట్టణంలో లెనిన్ నగర్, బి ఆర్ నగర్ తదితర స్లమ్ ఏరియాలలో గుడిసెలలో నివసిస్తున్న పేదవారికి పట్టాలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులు స్వీకరించిన లబ్ధిదారులు వచ్చే పది రోజుల్లోగా ఇండ్ల నిర్మాణాలకు గ్రౌండింగ్ చేయాలన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి కార్పొరేటర్లు వస్కుల బాబు సోమిశెట్టి ప్రవీణ్ పల్లం పద్మ ముష్కమల్ల అరుణ చింతాకుల అనిల్ కుమార్ భోగి సువర్ణ పోశాల పద్మ కావేటి కవిత బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ గుండు చందన పూర్ణ చందర్ ఓని స్వర్ణ లత ఫూర్కాన్ బాల్నే సురేష్ బస్వరాజు కుమార స్వామి సురేష్ జోషి ఇందిరమ్మ ఇళ్ల జిల్లా నోడల్ అధికారి రామీ రెడ్డి, పిడి హౌజింగ్ గణపతి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఆర్ డి ఓ సత్య పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

### విద్యాసంస్థలు అంగన్వాడి కేంద్రాల సమీక్ష సమావేశం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 16 (సాక్ష్యం న్యూస్) :

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం,విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాల



నిర్వహణ సీజనల్ వ్యాధుల నివారణ సానిటేషన లపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, లతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్" లి సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో భాగంగా కొనసాగుతున్న పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు,

వెరిఫికేషన్, గ్రౌండింగ్ శాంక్షన్ ప్రొసీడింగ్స్ కాపీలు మంజూరు ఇప్పటికే 90% పూర్తి అయ్యిందని బేస్మెంట్ లెవెల్ అయినా వాటికి దశలవారీగా బిల్లులు చెల్లించాలని జూన్ 30 వరకు జిల్లాలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు, స్వయం సహాయక మహిళా సంఘాలలో సభ్యురాలుగా ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం బ్యాంకు లింకు రుణాలను మంజూరూ చేయాలని అందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఇందిరమ్మ ఇండ్ల పథకం లో ఎలాంటి జాప్యం లేకుండా సమయానుకూలంగా విధులు నిర్వహించాలని సూచించారు, జిల్లాలోని విద్యాసంస్థలు ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ, అంగన్వాడి కేంద్రాలలో తరగతి గదులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిరోజు సానిటేషన్ చేయాలని తరగతి గదులు, డైనింగ్ హాల్, టాయిలెట్స్ తదితర అంశాలపై ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనం స్నాక్స్, డిన్నర్ పిల్లల స్పందించే ఫుడ్ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన సంబంధిత వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, నాణ్యమైన , పౌష్టిక, న్యూట్రీషియన్ ఆహార పదార్థాలను అందించాలని సూచించారు, అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఎగ్ బిర్యానీ అందించాలన్నారు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో ఏదైనా మౌలిక వసతులు అదనపు తరగతి గదులు టాయిలెట్స్ ఇతర ఏ అవసరాలు ఉన్న నేరుగా సంబంధిత అధికారుల ద్వారా తరద దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు, విద్యా సంస్థలలో పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి షెడ్యూలు ప్రకారము వారి యొక్క ఆరోగ్య వివరములను భద్రపరిచి వారిని గమనిస్తూ ఉండాలని సూచించారు, ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకొని తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్స్, లవారీగా అవసరం ఉన్నచోట ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు, హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్ పై మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతిరోజు ఉదయం సాయంత్రం క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని ఆదేశించారు, ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఒ వెంకటేశ్వర్లు, డిపిఓ హరిప్రసాద్, డీఈవో రవీందర్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, వ్యవసాయ అధికారిని విజయనిర్మల, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా నాయక్, గ్రౌండ్ వాటర్ డి డి సురేష్, ఏ డి హెచ్ ఓ మరియన్న, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డి వి హెచ్ ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ నరేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ పై నిరసనగా ఇంద్రపార్క్ వద్ద మహాధర్న

### ఈ నెల17న హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద జరిగే మహాధర్నాని జయప్రదం చెయ్యండి

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి..ఊడుగుల లింగన్న

### దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యాకన్న

సాక్ష్యం న్యూస్ జూన్ 16 దంతాలపల్లి ప్రతినిధి:

స్థానిక మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో 17వ తేదీన ఆపరేషన్ కగార్ పేరిట కొనసాగిస్తున్న హత్యా కాండను వెంటనే ఆపాలని దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యాకన్న డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీతో బేశరత్తుగా శాంతి చర్చలు జరపాలనీ డిమాండ్ చేస్తూ హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద జరిగే మహా ధర్నా విజయవంతం కై తేది:16- 06- 2025 దంతాలపల్లి మండల కేంద్రంలో మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ పార్టీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న, దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యాకన్న లు మాట్లాడుతూ..ఆపరేషన్ కగార్ పేరిట కొనసాగుతున్న మధ్య భారతంలో ఆదివాసి జాతి జననానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం హత్యాకాండ కొనసాగిస్తుందన్నారు. మావోయిస్టు పార్టీ నాయకులను బూటకపు ఎన్కౌంటర్ల పేరట హత్యలు చేస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీ తో చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17న హైదరాబాదులో జరిగే మహాధర్న కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ దంతాలపల్లి సబ్ డివిజన్ నాయకులు. ఊడుగుల అనిల్, వలపు రాములు, వెంకన్న, లక్ష్మి, నరేష్,రాజు ,నవ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## మోడీపై నమ్మకంతోనే మూడుసార్లు విజయం

భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

రాజమహేంద్రవరం,జూన్16(సాక్ష్యం): ప్రజలు తమపై నమ్మకంతో కేంద్రంలో మూడుసార్లు ఎన్డీయే కూటమిని గెలిపించారని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. మోడీ అంటే ఓ నమ్మకమని అన్నారు. అవినీతి రహిత పాలన అందిచిన ఘనత మోడీదేనని అన్నారు. ప్రభుత్వ సుపరిపాలన, పేదల సంక్షేమంపై రాజమహేంద్రవరంలో ఆమె సమీక్ష నిర్వహించారు. అనంతరం మిడియాతో మాట్లాడారు. '2047 నాటికి మనం 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవాలి. ప్రధాని మోదీ ఏ పథకం చేపట్టినా పేదలను కేంద్ర బిందువుగా చేసుకుని కార్యక్రమాలు చేపడతారు. గతంలో కేవలం ఏడు కోట్ల మంది మాత్రమే బ్యాంకింగ్ రంగానికి దగ్గరగా ఉండేవారు. ప్రస్తుతం 52 కోట్ల మందికి సేవలు అందుతున్నాయి. దేశవ్యాప్తంగా 15 కోట్ల మందికి జలజీవన్ మిషన్ కింద మంచినీటి సరఫరా జరుగుతోంది. 12 కోట్ల మందికి మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాం' అని పురందేశ్వరి తెలిపారు. ఎపిలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సుపరిపాలన అందిస్తోందని అన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందించే కృషి జరుగుతోందని అన్నారు.

## 30 లక్షల మంది తల్లులకు వందనం ఎగవేత

### సంక్షేమ పతకాలకు కూటమి సర్కార్ తూట్లు
### జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం
### పుస్తకావిష్కరిణలో మల్లాది విష్ణు విమర్శలు

విజయవాడ,జూన్16(సాక్ష్యం): చంద్రబాబు అధికారం కోసం వైఎస్ జగన్ సంక్షేమ పథకాల పేర్లు మార్చారని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆరోపించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ విచ్ఛిన్నం అయిపోయింది. 30 లక్షల మందికి తల్లులకు తల్లికి వందనం ఎగ్గొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచారని ఘాటు విమర్శలు చేశారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, డిప్యూటీ మేయర్ శైలజ రెడ్డి, వైఎస్సార్ కార్పొరేటర్ విజయవాడలో జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ.. ఏపీలో కూటమి ప్రభుత్వం చేస్తున్న విధ్వంసాలనుఈ పుస్తకంలో వివరించాము. కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచారు. చంద్రబాబు అధికారం కోసం వైఎస్ జగన్ సంక్షేమ పథకాల పేర్లు మార్చారు. 30 లక్షల మందికి తల్లులకు తల్లికి వందనం ఎగ్గొట్టారు. వైజాగ్ ప్రభుత్వ పాఠశాలలో టీచర్స్ లేరని విద్యార్థులు ధర్నా చేసిన సందర్భాలు ఉన్నాయి. చంద్రబాబు 17 వందల కోట్లు పెట్టిన బకాయిలను వైఎస్ జగన్ తీర్చారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం దారుణం. జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం అనే పుస్తకాన్ని అందరు చదవాలి. కరెంటు చార్జీల పేరుతో చంద్రబాబు రూ.15 వేల కోట్లు వసూలు చేస్తున్నారు. బుడమేరుతో ముంపు గురైన ప్రజలకు న్యాయం చేసిన పరిస్థితి లేదు. శాతవాహన కళాశాల ను కబ్జాకు గురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. హిందూ దేవాలయాల మీద తెలుగుదేశం పార్టీకి సంబంధించి వారు దాడి చేస్తున్నారు. సంవత్సరం కాలంలోనే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకత వచ్చింది. లోకేష్ మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదు. తల్లికి వందనంలో 87 లక్షల మంది తల్లులకు ఇవ్వాలని లెక్కలు ఉన్నాయి. లోకేష్ తనకు తానే సవాల్ విసురుకుంటున్నాడు' అని అన్నారు. డిప్యూటీ మేయర్ శైలజ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో వైఎస్ జగన్ బటన్ నొక్కితే హేళనగా మాట్లాడారు. మీరెందుకు బటన్ నొక్కి ప్రజల ఖాతాల్లో నగలు జమ చేయడం లేదు. చంద్రబాబు ఎవరికీ మంచి చేసిన విధానం లేదు. చంద్రబాబు మద్యాన్ని ప్రోత్సహిస్తున్నారు. వైఎస్ జగన్ స్కూల్ డెవలప్మెంట్ కోసం డబ్బులు కేటాయిస్తే హేళన చేశారు. మీరు.. 13 వేలు తల్లులు ఖాతాలో వేసి మోసం చేశారు. ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టండి. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని రాష్ట్ర ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. చదువుకునే విద్యార్థులు, రైతులు, మహిళలను చంద్రబాబు మోసం చేశాడు' అని తెలిపారు.

## విజయవాడలో 72 అడుగుల మట్టి మహాగణపతి

పూజా కార్యక్రమంలో పాల్గొన్న నటుడు సుమన్

విజయవాడ,జూన్16(సాక్ష్యం): విజయవాడలో 72 అడుగుల మట్టి మహాగణపతిని ఏర్పాటుకు పూనుకున్నారు. విజయవాడ లేబరు కాలనీ మైదానంలో డూండీ గణేశ్ సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి మహాగణపతి విగ్రహ ఏర్పాటు కోసం సోమవారం శంకుస్థాపన చేశారు. ఇంతపెద్ద విగ్రహం మట్టితో చేయడం అభినందనీయమని సీనియర్ నటుడు సుమన్ అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నటుడు సుమన్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా మట్టితో మహాగణపతిని తయారు చేయడం స్ఫూర్తినీయమన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ఎటువంటి విఘ్నాలు తలెత్తకుండా గణేశుని ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. ఎంపీ కేశినేని శివనాథ్ తనయుడు వెంకట్ మాట్లాడుతూ వినాయక చవితికి అందరూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి ప్రతిమలకు పూజ చేయాలన్న స్ఫూర్తిని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో డూండీ గణేష్ సేవా సమితి కలిగించిందన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా 72 అడుగుల మట్టి మహాగణపతిని ఏర్పాటు చేసి భక్తుల మన్నను పొందామన్నారు. ఈ కార్యక్రమంలో డూండీ గణేష్ సేవా సమితి కమిటీ సభ్యులు గద్దం రవి, ముక్తేశ్వరరావు, సుబ్బారావు, కూటమి నాయకులు శివశర్మ లక్ష్మణరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ అంటే నమ్మకం- చంద్రబాబు అంటే మోసం

### తప్పుడు వాగ్దానాలను తెలిపేందుకే పుస్తకం
### మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్

విజయవాడ,జూన్16(సాక్ష్యం):
జగన్ అంటే నమ్మకం- చంద్రబాబు అంటే మోసం అనే పుస్తకాన్ని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం గడుస్తున్న ప్రభుత్వం చేసిన తప్పుడు వాగ్దానాలు ప్రజలకు తెలిసే విధంగా పుస్తకాన్ని ఏర్పాటు చేశాం అన్నారు. కూటమి సర్కార్ కేవలం వైసీపీ పార్టీని ఇబ్బంది పెట్టడం, వైసీపీ కార్యకర్తలని అరెస్టు చేసే పనిలోనే బిజీగా ఉన్నారని వెల్లంపల్లి అన్నారు. ఇక, కూటమి ప్రభుత్వాన్ని దేని గురించి అయినా ప్రశ్నిస్తే అరెస్టు చేస్తున్నారు అని మాజీ మంత్రి వెల్లంపల్లి పేర్కొన్నారు. ఇక, తల్లికి వందనం అనే పేరుతో రూ. 13 వేల రూపాయలు వేస్తానని చెప్పిన చంద్రబాబు.. ఎంతమంది విద్యార్థులకు తల్లికి వందనం ఇచ్చాడో చెప్పాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకుని, ఇప్పుడు అదే ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు.. గతంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేసినప్పుడు.. ఈ రాష్ట్రం శ్రీలంక అయిపోతుంది, అప్పుల్లో కూరుకుపోయిందని తప్పుడు ప్రచారం చేశారు చంద్రబాబు.. మరి ఇప్పుడు ఈ సంవత్సర కాలంలో చంద్రబాబు ఎంత అప్పు చేసాడో ప్రజలు చెప్పాలి వెల్లంపల్లి శ్రీనివాస్ అడిగారు. అయితే, 40 ఏళ్ల ఎక్స్ పీరియన్స్ ఉందని చెప్పుకొని తిరిగే చంద్రబాబు, దేశంలో మోడీ కంట నేనే సీనియర్ అని చెప్పుకునే ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి తెలియదా అని వైసీపీ నేత వెల్లంపల్లి పేర్కొన్నారు. చంద్రబాబు అంటే పథకాలు అమలు చేయని వ్యక్తి.. ప్రజలు ఎవరికీ పథకాలు కూడా పథకాలు రావు.. ఎంతసేపు రెడ్ బుక్ అని భయపెట్టేలని తిరుగుతున్నారు.. ఎవరు భయపడడానికి సిద్ధంగా లేరు అన్నారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ఈ పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ చేరి విధంగా కృషి చేస్తామని వెల్లంపల్లి శ్రీనివాస్ చెప్పుకొచ్చారు.

# యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

### విశాఖ యోగా దినోత్సవంతో గిన్నిస్ రికార్డు
### విశాక బీచ్‌లో యోగా ఏర్పాట్లు పరిశీలన
### అధికారులకు పలు సూచనలు చేసిన బాబు

విశాఖపట్నం,జూన్16(సాక్ష్యం): యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని సీఎం చంద్రబాబు అన్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నిరంతర శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విశాఖలో ఈ నెల 21న నిర్వహించబోతున్న యోగా దినోత్సవ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. యోగా దినోత్సవ ఏర్పాట్లపై స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు సీఎంకు వివరించారు. భద్రత ఏర్పాట్లపై డీజీపీ హరీశ్‌గుప్తా వివరించారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల తర్వాత అతిపెద్ద యోగా కార్యక్రమం చేపడుతున్నాం. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులకు ఎక్కేలా ఏర్పాట్లు పర్యవేక్షించాలి. సెక్రటేరియట్ యూనిట్ సిబ్బంది పర్యవేక్షణ ఏర్పాట్లు చేయాలి. క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని ఏర్పాటు చేస్తే జవాబుదారీతనం ఉండదు. సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పని చేయాలి. యోగా నిర్వహణలో కొత్త రికార్డు సృష్టించబోతున్నాం. దాదాపు 3.4 లక్షల మందికి ఒకే ప్రాంతంలో ఏర్పాట్లు రికార్డ్ సృష్టించ బోతున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బీచ్ రోడ్ నుంచి రుషికొండ వరకూ ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో అధికారులను అడిగి ముఖ్యమంత్రి యూనిట్‌గా సిబ్బంది పర్యవేక్షణపై ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని నియమిస్తే జవాబుదారీ ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. చంద్రబాబు వెల్లడించారు. విశాఖలో ఐదు లక్షల మందితో యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒక్కచోటే మూడు లక్షల మందితో యోగా చేసేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ఏపీవ్యాప్తంగా





చేస్తున్నాం' అని చంద్రబాబు అన్నారు. అంతకుముందు యోగా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను సీఎం పరిశీలించారు. ఆర్కే బీచ్ వద్దకు వెళ్లి జిల్లా అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. వీఐపీల భద్రత తదితర అంశాలపై అధికారులు సీఎంకు వివరించారు. విశాఖపట్నం నగరంలో నిర్వహించే యోగా కార్యక్రమంతో సరికొత్త తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సీఎంకు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేశ్, ఐపీఎస్ అధికారులు వివరించారు. అనంతరం ఆంధ్ర యూనివర్సిటీలో మంత్రుల కమిటీ, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. సెక్రటేరియట్ సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్‌లోకి యోగా కార్యక్రమం ఎక్కేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నిరంతర శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. దాదాపు 3.4 లక్షల మంది ఒకే చోట యోగా చేయడానికి ఏర్పాట్లు చేశామని సీఎం రెండు కోట్ల మంది యోగా డేలో పాల్గొంటారని చెప్పారు. యోగా డేలో నేవీ 11 యుద్ధ నౌకలను ప్రదర్శిస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. ఒక చారిత్రక కార్యక్రమానికి విశాఖపట్నం వేదిక అవుతోందని అన్నారు. 11ఏళ్ల యోగా డేకు విశాఖ అనువైన ప్రదేశమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'ప్రశాంతతకు, పాజిటివ్ యాటిట్యూడ్‌కు నిలయం విశాఖపట్నం. ఇక్కడి ప్రజలకు ఒక పిలుపునిస్తే దాన్ని పాటిస్తారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖలో చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరారు. విశాఖపట్నం యోగాకు అనువైన ప్రదేశం. యోగ అందరి జీవితాల్లో భాగం కావాలి. ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు యోగా ద్వారా తగ్గుతాయి. యోగా అనేది వారసత్వ సంపద.. ప్రజల భవిష్యత్తు కోసం చేస్తున్న పెద్ద ఈవెంట్ ఇది. అందరూ అన్నివర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని కోరుతున్నాం. యోగా ప్రివెంటివ్ హెల్త్‌కి బాగా ఉపయోగపడుతుంది. యోగా ద్వారా మన కోసం మనం సమయం కేటాయించాలి. యోగాకి చదువు అక్కరలేదు కామన్‌సెన్స్ ఉంటే సరిపోతుంది. హెల్తీ వెల్తీ హ్యాపీ సొసైటీ కోసం పనిచేస్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ యోగా ఎక్కువగా ప్రమోట్ చేస్తున్నారు.ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ మా లక్ష్యం' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. 'విశాఖపట్నం ఒక ప్రాంతంలోని 3.5 లక్షల మంది.. విశాఖ అంతట కలిపి 5 లక్షల మంది పాల్గొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది పాల్గొంటున్నారు. యోగా ద్వారా గిన్నిస్ రికార్డుతో పాటుగా సుమారుగా 22 రికార్డులు నమోదు చేయబోతున్నాం. వర్షం వస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేశాం. ప్రస్తుతం వర్షం వచ్చేందుకు ఆస్కారం లేదు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేచురోపతి అండ్ యోగా చేయాలని ఆలోచన చేస్తున్నానీ. సమర్థవంతంగా, నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రజలు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలి. ఈ కార్యక్రమం తదనంతరం కూడా యోగాని కొనసాగిస్తాం' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.అంతకుముందు విశాఖ చేరుకున్న సీఎం చంద్రబాబుకు పలువురు రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేశ్, వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, డోలా బాలవీరాంజనేయస్వామి, కొండపల్లి శ్రీనివాస్, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు.

# అరకొర ఫీజు రియంబర్స్‌మెంట్

### విద్యార్థుల జీవితాలతో చెలగాటం
### మండిపడ్డ వైకాపా విద్యార్థి నేత రవిచంద్ర

అమరావతి,జూన్16(సాక్ష్యం): గత ఏడాది పూర్తిగా ఎగ్గొట్టి, ఈ ఏడాది కూడా అరకొర నిధులు ప్రకటించిన టీడీపీ కూటమి ప్రభుత్వం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయకుండా, వారి జీవితాలతో ఆడుకుంటోందని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రవిచంద్ర ఆక్షేపించారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని, పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఎ.రవిచంద్ర హెచ్చరించారు. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆటలు: విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం ఆటలాడుకుంటోంది. ఈ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినా ఇంతవరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు జమ చేయలేదు. ఫీజు చెల్లించకపోవడంతో కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులకు టీసీ ఇవ్వకుండా వేధిస్తున్నాయి. మరోవైపు దీనిపై ఇప్పటికే సమావేశమైన ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలు, ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశాయి. ఇందులో అధికార పార్టీ నాయకులకు చెందిన కాలేజీలు కూడా ఉన్నాయి. విద్యార్థుల తరఫున చెల్లించాల్సిన ఫీజుకు నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి నారా లోకేష్, ఆ మాట నిలబెట్టుకోకుండా.. ఏడాది పాలన ఘనతలంటూ డప్పుకొట్టుకోవడం దారుణం. వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్ల కాలంలో అమలు చేసిన విద్యా సంస్కరణలను ఏడాదిలోనే నాశనం చేశారు. విద్యార్థులకు విద్యాదీవెన కిట్లు కూడా సకాలంలో అందని పరిస్థితి నెలకొంది. పరీక్షలు కూడా విజయవంతంగా నిర్వహించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. ప్రైవేటు ఎయిడెడ్ కాలేజీల భూములపై కన్నేసి కాజేయడానికి టీడీపీ నాయకులు పోటీ పడుతున్నారు. పిల్లల చదువులను ఈ ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవడం లేదు. విద్యార్థుల బకాయిలు రూ.6,400 కోట్లు: 2024 ఏప్రిల్ నుంచి 2025 జూన్ 16 నాటికి ఆరు త్రైమాసికాలకు సంబంధించి విద్యార్థులకు ప్రభుత్వం రూ.6,400 కోట్లు బకాయి పడింది. అందులో రూ.4,200 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ కాగా, రూ.2,200 కోట్లు స్కాలర్‌షిప్ బకాయిలు ఉన్నాయి. ఈ మొత్తం ఎప్పటిలోపు చెల్లిస్తారో ప్రభుత్వం స్పష్టంగా చెప్పడం లేదు.
ఫీజు బకాయిలు ఎప్పటికప్పుడు విడుదల చేయని కారణంగా పేద విద్యార్థులు చదువులు మధ్యలోనే ఆపేయాల్సిన దుస్థితి నెలకొంది. కొందరు విద్యార్థులు ఫీజులు కట్టుకోవడం కోసం కూలీ పనులకు వెళ్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక క్వార్టర్లీ ఫీజు చెల్లింపు విధానాన్ని రద్దు చేసి హాఫ్ ఇయర్లీ విధానం తీసుకొచ్చారు. తల్లుల ఖాతాల్లో కాకుండా నేరుగా కాలేజీల ఖాతాల్లోనే విద్యార్థుల ఫీజులు జమ చేస్తామని చెప్పారు. రెండుసార్లు గడువు పూర్తయినా విద్యార్థుల తరఫున ప్రభుత్వం ఫీజులు జమ చేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులను తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నాయి. పరీక్షలప్పుడు హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది పెట్టాయి. విద్యార్థుల తల్లిదండ్రులతో అంగీకార పత్రాలు రాయించుకుని వారిని పరీక్షలకు పంపించిన దుస్థితికి రాష్ట్ర విద్యావ్యవస్థను తీసుకెళ్లారు. అబద్దాలు చెబుతున్న ప్రభుత్వం: రెండు క్వార్టర్ల ఫీజు చెల్లించామని ఈ ప్రభుత్వం అబద్దాలు చెబుతోంది. వాస్తవానికి ఏడాది కాలంలో కేవలం ఒకటిన్నర క్వార్టర్ ఫీజును మాత్రమే జమ చేసింది. ఒక క్వార్టర్ పూర్తిగా ఇచ్చి ఇంకో క్వార్టర్ సగం మాత్రమే చెల్లించి రూ.300 కోట్లు పెండింగ్ పెట్టారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఏటా రూ.2,800 కోట్లు, స్కాలర్‌షిప్ కింద మరో రూ.1,100 కోట్లు.. అలా ఏటా మొత్తం రూ.3,900 కోట్ల చొప్పున రెండేళ్లకు కలిపి రూ.7800 కోట్లు చెల్లించాలి. కానీ కూటమి ప్రభుత్వం ఒకటిన్నర క్వార్టర్ ఫీజు మాత్రమే చెల్లించి రూ.6400 కోట్లు పెండింగ్ పెట్టింది. ఈ ఏడాది బ్జడెట్‌లో అరకొరగా రూ.2,600 కోట్ల కేటాయింపు చూపినా, ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా విద్యార్థుల చదువులను గాలికొదిలేసింది.

## జగన్ పల్నాడు జిల్లా పర్యటనకు చిత్రవిచిత్రమైన ఆంక్షలు

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి అంబటి రాంబాబు

గుంటూరు,జూన్16(సాక్ష్యం): జగన్ పల్నాడు జిల్లా పర్యటనకు పోలీసులు చిత్రవిచిత్రమైన ఆంక్షలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. పోలీసుల వేధింపులకు ఆత్మహత్యకు పాల్పడ్డ వైసీపీ కార్యకర్త నాగ మల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించ నున్నారు. ఆయన పర్యటనకు అనుమతి తీసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారు.. జగన్ ఇంట్లో నుంచి బయటకు వస్తే ఊరుకోం అనేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పొదిలి పర్యటనలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళ్ళారు.. అక్కడ నలుగురు మహిళల్ని పెట్టి నల్ల



బెలూన్లతో జగన్ కి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు.. వాళ్ళే రాళ్ళు వేసి మావాళ్ళ మీద కేసులు పెట్టారు అని అంబటి రాంబాబు ఫైర్ అయ్యారు.అయితే,పోలీసుల వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పేందుకు జగన్ వస్తున్నారని మాజీమంత్రి అంబటి రాంబాబు తెలిపారు. జగన్ వెళు తున్నారంటే అనేక మంది అనుసరిస్తారు.. వైఎస్సార్ బిడ్డగా జగన్ కోసం జనం వస్తారు.. పార్టీ కార్యకర్త మృతి చెందారు.. కాబట్టే వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శకు వెళ్తున్నారు.. ఇక, జగన్ బయటకు వస్తున్నాడంటే చంద్రబాబు, లోకేష్ భయపడుతున్నారు అని ఎద్దేవా చేశారు. మేం ఇన్ని పర్యటనలకు వెళ్ళాం.. ఎక్కడైనా లా అండ్ ఆర్డర్ సమస్య వచ్చిందా అని ప్రశ్నించారు. జగన్ పర్యటనలు భగ్నం చేయాలనే కుట్రలు చేస్తున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు. మిస్టర్ లోకేష్, మిస్టర్ చంద్రబాబు అధికారం ఉంది కదా అని మీ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు అని అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఓ పక్క కేసులు పెడతారు.. మాపైనే దాడులు చేస్తారు.. ప్రజాస్వామ్యంలో ఎన్నాళ్లు సాగుతుందో మేము చూస్తామని అన్నారు. మీరు చేసిన వాగ్దాన భంగాలు ప్రజల్లోకి తీసుకువెళ్తున్నాం.. మీరు ఎన్నాళ్లు అనిచి వేస్తారో మేము చూస్తామని తెలిపారు. జగన్ కు ప్రజల్లో జనాదరణ పెరుగుతుంది.. ఇప్పటి వరకు చంద్రబాబు వెన్నుపోటు మంచితనాలు చాలా చూశాం.. భయపడితే రాజకీయాలు చేయలేం అని మాజీ మంత్రి అంబటి రాంబాబు చెప్పుకొచ్చారు.

# కొండపల్లి మున్సిపాలిటీ టీడీపీ కైవసం

ఎన్టీఆర్ జిల్లా, జూన్16: ఎన్టీఆర్ జిల్లాలో మరో మున్సిపాలిటీని టీడీపీ కైవసం చేసుకుంది. కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను తెలుగుదేశం పార్టీ దక్కించుకుంది. చైర్మన్‌గా టీడీపీకి చెందిన చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్‌గా చుట్టుకుదురు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అలాగే వైస్ చైర్‌పర్సన్‌గా ఇండిపెండెంట్ అభ్యర్థి కరిమికొండ శ్రీలక్ష్మి ఎన్నికయ్యారు. అయితే కొండపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఫలితంపై తీవ్ర ఉత్కంఠం నెలకొంది. ఈ క్రమంలో స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ దగ్గరుండి మరీ అక్కడి పరిస్థితులను పర్యవేక్షించారు. హైకోర్టు ఆదేశాల మేరకు సీల్డ్ కవర్లో తీర్పు ఫలితం అధికారుల వద్దకు వచ్చింది. ఈ క్రమంలో భారీ బందోబస్తు మధ్య సీల్డ్ కవర్‌ను తెరిచి.. ఫలితాలను ప్రకటించారు అధికారులు. కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను టీడీపీ దక్కించుకున్నట్లు అధికారులు




వెల్లడించారు. మరికాసేపట్లో కొండపల్లి మున్సిపల్ చైర్మన్‌గా చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్ పర్సన్‌లుగా కరిమికొండ శ్రీలక్ష్మి, చుట్టుకుదురు శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కొండపల్లి మున్సిపాలిటీకి మొత్తం 29 వార్డులు ఉన్నాయి. ఇందులో 14 టీడీపీ, 14 వైసీపీ సరి సమానంగా కైవసం చేసుకున్నాయి. అలాగే ఒక ఇండిపెండెంట్ గెలుపొందారు. ఈ క్రమంలో ఇండిపెండెంట్ అభ్యర్థి టీడీపీకి మద్దతు ఇవ్వడం తెలుగుదేశం పార్టీ సీట్లు 15కు చేరాయి. దీంతో కొండపల్లి మున్సిపాలిటీ టీడీపీ సొంతమైంది. మరోవైపు 14 మంది వైసీపీ కౌన్సిలర్లకు గాను కేవలం 8 మంది సభ్యులు మాత్రమే హాజరవగా.. మిగిలిన వారు గైర్హాజరయ్యారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట

– అంగన్వాడి కేంద్రాలలో అక్షరాభ్యాసం





**చిట్యాల జూన్ 17(సాక్ష్యం)బీ** చిట్యాల మండలంలో ఏపూరు, వణిపాకల,నేరడ గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నకరికంటి సునీత పాల్గొని పిల్లలతో అక్షరాభ్యాసం చేయించడం జరిగింది అనంతరం మాట్లాడుతూప్రీస్కూలలో విద్యతోపాటు అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం ముగించడం జరుగుతుంది. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది.అనంతరం మర్గి అశోక్ విద్యార్థులకు పలకలు బహుమతిగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు అంజయ్య,నేరడ గ్రామపంచాయతీ సెక్రటరీ,మేకల వెంకటేశ్వర్లు,కారోబార్ ముశం శ్రీనివాస్,ఏఎన్ఎం స్వప్న, అంగన్వాడీ టీచర్లు,ఎన్ హంసమ్మ,డి ధనలక్ష్మి,మేడి జానకమ్మ,ఎస్ అలివేలుమంగ,వి సుజాత,కే జ్యోతి,కే నాగరాణి,ఆశా వర్కర్లు బి వసంత,వి సైదమ్మ,వి నాగమణి,బి నీరజ,బి లక్ష్మి, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాగులు అందజేత



**చిట్యాల జూన్ 17(సాక్ష్యం)బీ** చిట్యాల పట్టణం శివనేని గూడెంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పూర్వ విద్యార్థి యూని అడ్వైజర్ సీఈవో కన్నెబోయిన బాలు యాదవ్ విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు స్వచ్ఛమైన విద్యా అందించాలని కోరారు గ్రామంలోని ప్రముఖులు పాఠశాల పేద విద్యార్థులు నాదుకోవడానికి ముందుకు రావాలని సూచించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండ మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు బ్యాగులు అందించిన దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రాములమ్మ, ఉపాధ్యాయులు నర్ర నరేందర్ రెడ్డి, గంగుల కృష్ణకొప్పుల ఉపేందర్, కన్నబోయిన చంద్రయ్య,లక్ష్మమ్మ, రుద్రవరం సహదేవులు,శ్రీశైలం కృష్ణయ్య,బొబ్బిలి రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో సీఎం ప్రసంగాన్ని వీక్షించిన రైతులు






**చిట్యాల జూన్ 16(సాక్ష్యం):** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల, వెలిమినేడు గ్రామలలోని రైతు వేదికలలో వీడీయో కాన్సెరెన్స్ ద్వారా రైతు నేస్తంను సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండలంలోని అధికారులు రైతులు రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ ఎసి రెడ్డి దయాకర్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణ నాయక్, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొనేటి యాదగిరి,పాల ఉత్పత్తిదారుల సంఘం అద్యక్షుడు గుత్తా యాదగిరి రెడ్డి,అద్దెల లింగారెడ్డి,పల్లపు బుద్ధుడు, గొలనుగొండ దశరథ,గుండ్రంపల్లి సెక్రటరీ కృష్ణయ్యపాల్గొన్నారు.

# ఈనెల 20 లోపు భూసమస్యలపై దరఖాస్తులు చేసుకొండి

– తహశీల్దార్ నంగునూరి రమేష్



**ఖానాపురం జూన్ 16 ( సాక్ష్యం న్యూస్ ) :** రైతులు తమ భూసమస్యలపై ఈనెల20 లోపు స్థానిక తహశీల్థార్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవచ్చునని ఖానాపురం మండల తహశీల్దార్హౌనంగునూరి రమేష్ తెలిపారు. ఈసందర్భంగా తహశీల్థార్ మాట్లాడుతూ భూసమస్యలపై భూభారతి గ్రామసభలో దరఖాస్తు చేయని రైతులకు ప్రభుత్వం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించందన్నారు. రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు. ఖానాపురం మండలంలో జూన్ 3నుంచి 14వ తేది వరకు భూభారతి గ్రామసభలు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామసభలలో గాని స్థానిక కార్యాలయం వద్ద గాని రైతుల నుంచి సుమారు 5వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారంగా వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి భూసమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ ఎస్ రాజా రేణుక ఏ ఎస్ ఓ జి. సుగుణ, యంఆర్ ఐ గాయత్రి, ఏఆరఐ సిహెచ్ స్వామి. జూనియర్ అసిస్టెంట్స్ గోవర్ధన్, సుధాకర్, మాధవి, రమేష్, శివకోటి, సతీష్ రెడ్డి, రికార్డు అసిస్టెంట్ ఐలేష్, స్వామి, రవి, తదితరులు పాల్గోన్నారు.

# మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



**కంటోన్మెంట్ జూన్ 16 (సాక్ష్యం న్యూస్)** నూతనంగా నియమితులైన రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సెక్రటేరియట్ లోని తనకు కేటాయించిన ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మంత్రి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ నియోజకవర్గ అభివృద్ధి కోసం సహకరించాల్సిందిగా మంత్రిని కోరినట్లు తెలియజేశారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన హరిచంద్రను కలెక్టర్ ఆఫీసులో ఎమ్మెల్యే శ్రీ గణేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఎమ్మెల్యే పద్మావతి ముందస్తు జన్మదిన వేడుకలు



**కోదాడ జూన్ 16 (సాక్ష్యం)** కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ముందుగా సోమవారం నాడు కోదాడ క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి, స్వీట్స్ అందజేసి శుభాకాంక్షలు తెలిపిన కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు.ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, పద్మావతి ఆధ్వర్యంలో నియోజక వర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని అన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు





**కోదాడ జూన్ 16 (సాక్ష్యం )** కోదాడ మండల పరిధిలోని చిమిర్యాల గ్రామం పిఎసిఎస్ కార్యాలయ ఆవరణలో చైర్మన్ కొత్త రఘుపతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త గురవయ్య, మాజీ సర్పంచ్ కొండ శైలజ, పూర్ణ, నాగిరెడ్డి, వీర ప్రసాద్, మాధవరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గంట్ల లీలాదేవికి నివాళులర్పించిన వేముల వీరేశం

**చిట్యాల జూన్ 17(సాక్ష్యం)** చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి



గ్రామంలో గంట్ల లక్ష్మా రెడ్డి సతీమణి లీలాదేవి సోమవారం మరణించిన ఆమె పార్థివ దేహానికి పూల వేసి నివాళు లర్పించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు.ఆయన వెంట మాజీ ఎంపీ చైర్మన్ కాటం వెంకన్న,జడల చిన్న మల్లయ్య,నీలకంఠ లింగస్వామి, చెరుకుపల్లి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**చిట్యాల జూన్ 17(సాక్ష్యం)** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామపంచాయతీ అటెండర్ మంకాల మల్లయ్య ఇటీవల కాలంలో మరణించగా ఆయన సంతాప సభలో పాల్గొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ అనంతరం వేముల వీరేశం ఆదేశానుసారం ఆ కుటుంబానికి ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి,మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఏనుగు సుధాకర్ రెడ్డి, దేశబోయిన మల్లేష్,మేడబోయిన సత్తయ్య,మంకాల లింగయ్య, చింతకింది వెంకటేష్,దేశబోయిన సత్తయ్య,మేడి రాజు,వట్టిపెల్లి మల్లేష్,గోలి నరేష్, దేశబోయిన మురళి,తాటికొండ బుచ్చమయ్య, నందిపాటి యాదయ్య,వెన్నపూసల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

# అనుమతి లేని నారాయణ పాఠశాల సీజ్



**హనుమకొండ జూన్ 16(సాక్ష్యం న్యూస్ ) :** హనుమకొండ హంటర్ రోడ్‌లో అక్రమంగా నడుస్తున్న కార్పొరేట్ నారాయణ పాఠశాలపై అధికారులు చురుగ్గా చర్యలు చేపట్టారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా అడ్మిషన్లు తీసుకుంటూ, తరగతులు నిర్వహిస్తున్నట్టు సమాచారం అందడంతో విద్యాశాఖ అధికారులు మంగళవారం ఉదయం పాఠశాల పై తనిఖీలు చేపట్టారు. తద్వారా అక్కడ ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠశాల నిర్వహణ జరుగుతోందని నిర్ధారించిన ఎంఈవో (మండల విద్యాశాఖ అధికారి) ఆధ్వర్యంలో పాఠశాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. అనుమతుల్లేకుండా నడుస్తున్న పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నాయన్నారు. తల్లిదండ్రుల నుండి అధికంగా ఫీజులు వసూలు చేస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తే ఈ తరహా పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. ఈ ఘటన విద్యార్థుల తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళనకు దారి తీసింది. నగరంలోని ఇతర అనుమతి లేని విద్యాసంస్థలపై కూడా త్వరలో పరిశీలన చేపడతామని అధికారులు వెల్లడించారు.

# బావోజీ గూడెం గ్రామ పంచాయతీలో వైద్య శిబిరం

– వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 16 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బావోజీగూడెం గ్రామ పంచాయతీలో మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరం లో ముఖ్యం గా జ్వరం, జలుబు, దగ్గు, ఒళ్ళు నొప్పులు మరియు బిపి, షుగర్ టెస్ట్ చేయడం జరిగింది. అదేవిదంగా మలేరియా , డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగింది. ఈ శిభిరం లో 55 మందిని పరీక్షించి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి, సూపెర్వైసర్స్ సుదర్శన్, ఆచార్యులు, హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య, ఏ ఎన్ ఎం ఎస్ ,కీర్తి,అశ్విని, ఆశ ధనమ్మ తదితరులు పాల్గొన్నారు

# దొరికిన సెల్ ఫోన్‌ను యజమానికి అప్పగించిన పెట్రో కార్ డ్రైవర్ రాజ్ కుమార్



**సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 16 ...** మొబైల్ ఫోన్ ను కేవలం గంట వ్యవది లోనే పోలీసులు మొబైల్ ఫోను సంబంధిత యజమానికి అప్పగించిన సంఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. లాలాపేట కు చెందిన ఓ వ్యక్తి తన సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నాడు. పెట్రోలింగ్ డ్యూటీలో ఉన్న పెట్రో కార్ డ్రైవర్ రాజకుమార్ కు మొబైల్ ఫోను దొరికింది. దీంతో డ్రైవర్ రాజకుమార్ ఆ ఫోన్ ను సంబంధిత యజమాని కోసం వెతికి, అతనిని కనుగొని, ఫోన్ ను అతనికి అప్పగించారు.ఈ సంఘటన నిజాయితీకి, చట్టాన్ని గౌరవించే మనస్తత్వానికి నిదర్శనంగా నినువలడం పట్ల స్థానికులు,సెల్ ఫోన్ యజమాని రాజకుమార్ ను అభినందించారు.

# ఘనంగా ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపి దినోత్సవం నిర్వహణ

– ఎన్ శంకర్మండల విద్యాధికారి





**సాక్ష్యం న్యూస్ సదశివపేట** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంసోమవారం రోజున బడిబాట కార్యక్రమంలో భాగంగా నందికంది ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలలో ఎఫ్.ఎల్.ఎన్ మరియు ఎల్.ఐ.పి దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్. శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఎంఓ వెంకటేశం మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా నేడు ఎఫ్.ఎల్.ఎన్ మరియు ఎల్.ఐ.పి దినోత్సవం పురస్కరించుకొని గత విద్యాసంవత్సరంలో విద్యార్థుల యొక్క తరగతి వారీగా ఆశించిన అభ్యసన ఫలితాలు, సబ్జెక్టు వారిగా ప్రదర్శించారని, అన్ని తరగతులలో విద్యార్థుల ద్వారా తయారుచేసిన చార్టులు మరియు టి.ఎల్.ఎమ్ ప్రదర్శించారని, ఎఫ్.ఎల్.ఎన్ ఆడియో సాంగ్ ప్లే చేస్తూ విద్యార్థులను అహ్లాదభరిత వాతావరణంలో క్విజ్ పోటీలు నిర్వహించారని తెలిపారు. ఎం.ఈ.ఓ మాట్లాడుతూ పాఠశాలలో గల విద్యార్థుల ప్రగతి ప్రదర్శన,వారి కృత్యాలను తల్లిదండ్రుల ముందు ప్రదర్శించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్.ఎంలు వినయ్ కుమార్,రాజశ్రీ, హెచ్.ఎం బసవయ్య,సిఆర్పిలు ఝాన్సీరాణి,రాజేశ్వర్,టీచర్స్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# 5 సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీలో పౌష్టికాహారం

– పిల్లలందరినీ అంగన్వాడీకి పంపించండి పోషక లోపాలు లేని పిల్లలుగా తీర్చిదిద్దుకుందాం

– తొర్రూరు ఏసిడిపిఓ విజయలక్ష్మి

– మడిపల్లి గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం



**సాక్ష్యం న్యూస్ జూన్16 తొర్రూరు ప్రతినిధి** 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడి సెంటర్లోనే పౌష్టికాహారం అందించడం జరుగుతుందని... తల్లిదండ్రులు మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడి సెంటర్ తప్పించి పోషక లోపం లేని పిల్లలుగా తీర్చిదిద్దడానికి సహకరించాలని తొర్రూరు ఏ సీడీపీఓ విజయలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని మడిపల్లి గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంగన్వాడి సూపర్వైజర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు చిన్నారులకు మహిళలకు ఎగ్ బిర్యానీ వండి వడ్డించారు. ఈ సందర్భంగా ఏసీ డిపిఓ మాట్లాడుతూ చిన్నపిల్లలకు అంగన్వాడి కేంద్రంలోని పోషక విలువలతో కూడిన ఆహారం అందించడం జరుగుతుందని తల్లిదండ్రులు ఇది గుర్తించి మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రానికి పంపించడం వల్ల స్కూలు అంటే భయం పోతుందని తరువాత స్కూలుకు వెళ్లడానికి ఇబ్బందులు లేకుండా వెళ్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి శోభారాణి, అంగన్వాడి టీచర్లు బి అరుణమ్మ, ఏ ఉదయశ్రీ, బీ సుజాత, ఆశా కార్యకర్త ఎం ఉపేంద్ర, అంగన్ వాడి ఆయాలు సమ్మక్క, సరిత, సోమలక్ష్మి, పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసము, అంగన్వాడి మేళ కార్యక్రమం.!

నర్సాపూర్ సిడిపిఓ హేమ భార్గవి.!





**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలో సోమవారం ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమాల్లో భాగంగా సామూహిక అక్షరాభ్యాసము, వెల్కండేలను ఘనంగా నిర్వహించడం జరిగింది. సామూహిక అక్షరాభ్యాసంలో భాగంగా పాఠశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. వెల్కమ్ డే లో భాగంగా పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల కృత్యాలతో పాఠశాల వైపు ఆకర్షితులను చేయడం కోసం సిడిపిఓ ఆదేశాల మేరకు అంగన్వాడి మేళ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోష, మనోరాబాద్ సూపర్వైజర్ మెహతా, మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు ఆయాలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### గోల్లగూడెం గ్రామం పదవ తరగతి పాసైన

## విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని స్పెషల్ రిపోర్ట్



**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం గొల్లగూడెం గ్రామంలోఇండొ బ్రిటిష్ ప్రైవేటు ఐటిఐ నేటి విద్య వ్యవస్థలో ఉద్యోగం దొరకడం చాలా కష్టతరమైనది నిరుపేద విద్యార్థులకు ఒక వరంగా భావించవచ్చు ఐటిఐ పూర్తి చేసిన వెంటనే ఉపాధి దొరికే అవకాశం ఉన్నది ప్రభుత్వ,ప్రైవేటు లో కూడా అవకాశం ఉంది.ఇంటర్,డిగ్రీ పూర్తి చేసిన ఉపాధి అవకాశాలు చాలా తక్కువ గా ఉన్నాయి అందుకని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఆలోచన చేసి పిల్లల భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని వారికి ఇష్టమైన ట్రేడ్ లో చేర్పించి మంచి భవిష్యత్ కు బాటవేస్తారని కోరుకుంటూ ఈ స్పెషల్ రిపోర్ట్. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఐటిఐ లను టాటా వారి సహకారం తో ఐటిఐ లను స్కిల్స్ నేర్పించి ఉద్యోగ అవకాశాలు ఇచ్చే అవకాశం ఉంది. ఇండో బ్రిటిష్ ప్రైవేటు ఐటిఐ ప్రిన్సిపాల్ టీ. శంకర్ రెడ్డి మాట్లాడుతూ రైల్వే కానీ ఆర్డినెన్సు ఫ్యాక్టరీ,భేల్ ఇతర కంపెనీలో కూడా అవకాశాలు ఉంటాయి అని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్ కు మంచి బాట అని పేర్కొన్నారు . అలాగే ఈ నెల 21.06.2025 చివరి తేది ఆన్లైన్ లో అప్లై చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమములో సంపత్ కుమార్, టీ.శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్, విద్య ప్రకాష్,వినయ్ కుమార్ పాల్గొన్నారు.

## గిరిజన తండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

– నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండలం కొత్తపేట రూప్ల తండాలో సోమవారం నాడు శివంపెట్ మండల సీనియర్ నాయకులు పులి మామిపులి మామిడి నవీన్ గుప్తా,ఆధ్వర్యములో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్ల కోసం ఎదురు చూడవద్దని ఉద్దేశంతో పేదవాడు సొంతింటి కలను సాకారం చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంపికైన లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని వారు వివరించారు.లబ్ధిదారులు సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు.గత పది సంవత్సరాలు బి ఆర్ఎస్ భుత్వం చేయలేని సంక్షేమ పథకాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని వారు వివరించారు. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని వారు అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ నాయని వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీ కాంతారావు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు,కమలా పుల్ సింగ్,మండల పార్టీ నాయకులు వారాల గణేష్, రాఘవరెడ్డి, యువ నాయకులు బుర్ర మురళి గౌడ్,పెద్దపులి సతీష్, పార్టీ మండల ఎస్టి సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్,నాయకులు ,దుర్గ నాయక్,వంజరి గౌరీ శంకర్, ఇసు గారి అరుణ్, ఈసారపు రాజు గౌడ్, నారాయణ, కొత్తపేట శివరామ గౌడ్, లస్కరిఆంజనేయులు, సోను, తదితరులు పాల్గొన్నారు.

## పర్మిషన్ లేని పాఠశాలలను సీజ్ చేయాలి

– ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదానాయక్



**మిర్యాలగూడ డివిజన్ జూన్ 16 (సాక్ష్యం న్యూస్)** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యా శాఖ అధికారి ఎంఈఓ బాలు నాయక్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో మండల పరిధిలో పుట్టగొడుగులెక్క పర్మిషన్ లేని పాఠశాలలు ప్రారంభించి విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి వేలాది రూపాయలు ఫీజుల పేరుతో తల్లిదండ్రుల రక్తాన్ని తాగుతున్న పట్టించుకోని విద్యాశాఖ అధికారులు తక్షణమే పర్మిషన్ లేని పాఠశాలపై చర్యలు తీసుకొని యజమాన్యం పై క్రిమినల్ కేసులు పెట్టాలని కోరారు అదేవిధంగా పట్టణంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం తమ ఇష్టానుసారంగా టెక్నో ఐఐటి ఆకర్షణీయమైన పదాల పేర్లతో వేలాది రూపాయలతో పుస్తకాలను అంగట్లో సరుకు లెక్క అనుకుంటున్నా పట్టించుకోని విద్యా అధికారులు అదేవిధంగా స్కూల్ యూనిఫామ్ స్కూల్లోనే అమ్ముతున్న విద్యాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోపోవడం సిగ్గుచేటు అన్నారు కావున తక్షణమే విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పుస్తకాలు స్కూల్ యూనిఫామ్ పేర్లతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్న పాఠశాల పై చర్యలు తీసుకోవాలని కోరారు లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ వేములపల్లి మండల కార్యదర్శి సంపత్ రాగ్య కిరణ్ వెంకటేష్ రఘు మనీ తదితరులు పాల్గొన్నారు.

### అందుడికి నిత్యావసర సరుకుల

## అందజేసిన శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్





**విద్యానగర్/ హైద్రాబాద్ జూన్ 16 (సాక్ష్యం న్యూస్)** శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ప్రతి నెల నిర్వహించే సేవ కార్యాక్రమాల్లో భాగంగా సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి ఈ రోజు అంధుడైన శ్రవణ్ కుమార్ కు నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకురాలు మాట్లాడుతూ సంస్థ ద్వారా అంధుడైన శ్రావణ్ కుమార్ కుటుంబానికి అవసరమైన వస్తువులను, వంట సామగ్రిని, దుస్తులను, దుప్పట్లను అందించడం జరిగిందని తెలియచేశారు. పేదలకు, దివ్యంగులకు తమవంతుగా సహాయం చేస్తున్నామని, ముందు ముందు తమ సంస్థ కార్యకలాపాలు విస్తరించేందుకు ప్రయత్నములు చేస్తున్నట్టు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో రమణ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

### ఆకుల విహాన్ జన్మదినం సందర్భంగా

## బగలాముఖి శక్తి పీఠం దేవాలయంలో ప్రత్యేక పూజలు





**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రంగా నిలసిన శ్రీబగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో మాసాయిపేటలోని సఫ్రాన్ వాల్యూ వెంచర్ డైరెక్టర్, ఉత్తమ ద ట్రైప్స్ ఆఫ్ ఇండియా, టైమ్స్ బిజినెస్ అవార్డు గ్రహీత ఆకుల రామకృష్ణ , రాణిలపుణ్య దంపతుల కుమారుడు ఆకుల విహాన్ పుట్టినరోజు సందర్భంగా బగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో ఎస్ఎల్ఎన్ మ్యాంగో వెంచర్ సూపర్వైజర్ నాగేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా నాగేష్ మాట్లాడుతూ బగలాముఖి అమ్మవారి దయవల్ల ఆకుల విహాన్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ భగలాముఖి అమ్మవారిని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో బగలాముఖిశక్తి పీఠం నాకు వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతే రాజు లక్ష్యంగా మన ప్రజా ప్రభుత్వం



**జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్ :** రాష్ట్రంలో ఉన్న 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానము ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం రోజున నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా జనగామ మండల చిటకోడూరు గ్రామ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గారు మరియు జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమ వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ,ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క ,వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు,ఇతర శాఖల మంత్రివర్యులు, వ్యవసాయ శాఖ అధికారులు,మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న రైతులు,రైతు సమస్యల గురించి,రైతు ఏ సమయాన్ని బట్టి ఏ పంట వేయాలి అనే దాని గురించి ఈ రైతు వేదికల ద్వారా రైతులకు చక్కగా వివరించడానికి ఈ యొక్క వీడియో కాన్ఫరెన్స్ ఉపయోగపడుతుందని సూచిస్తూ రైతులకు తగు సమాచారాన్ని అధికారులు ఇచ్చేలా మాట్లాడి సూచించారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నామాల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెక్కుడు వెంకటేష్,జనగామ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి,జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాష్ యాదవ్, వ్యవసాయ శాఖ అధికారులు,మహిళా సంఘాల నాయకురాలు దేవేంద్ర, విజయలక్ష్మి, మంజుల, కళావతి, అనూష, మహాలక్ష్మి. రైతులు గొల్లూరు యాదగిరి, బోట్ల ఉప్పలయ్య,గండి విజయ్, ఓరుగంటి నరసయ్య, జేరిపోతుల మహేందర్, రాజయ్య కాంగ్రెస్ నాయకులు సిరన్ రెడ్డి, రవి, ప్రమోద్, మారబోయిన నరసింహులు, మారగొని సురేష్, సంతోష్, రావుల రాజు, రమేష్, రఘు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,ఇతర పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో

## బిఆర్ఎస్ భవన్‌కు భారీగా తరలి వెళ్లిన పార్టీ శ్రేణులు

**కూకట్పల్లి జూన్ 16 (సాక్ష్యం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కు మద్దతుగా బి ఆర్ యస్ భవన్ కు కార్పొరేటర్లు, బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో భారీగా తరలి వెళ్లిన మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఫార్ములా ఈ రేసింగ్ కేసులో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కు అక్రమ కేసుల్లో ఏసీబీ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో ఈ రోజు కేటీఆర్ విచారణకు హాజరైతున్న సందర్భముగా తెలంగాణ భవన్ లో మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, మేకల సునీత రాము యాదవ్, ఏకే మురుగేష్ , అనిల్ కిషోర్ గౌడ్, జీకే హనుమంతరావు, చిన్న యాదవ్ , శ్రీనివాస్ గౌడ్, భాగ్యానంద్, సత్యనారాయణ, ఉస్మాన్, ఉపేందర్, లడ్డు నరేందర్ రెడ్డి, డోలీ రమేష్ , ఢిల్లీ పరమేష్,శోభన్ బాబు , లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాసులు, శరణ్ గిరి , సురేష్, హేమంత్ పటేల్, చిందం శ్రీనివాస్, అరుణ్ రావు,నర్సింగ్ రావు, రెబ్బ వాసు,సాయి గౌడ్, సుమన్ గౌడ్, పవన్, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, యువకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇంళ్లకు ఎలాంటి

## షరతులు లేకుండా పథకం అమలు చేయాలి

– కట్టుకున్న ప్రతివారికి ఇందిరమ్మ ఇల్లు పథకం డబ్బులు వర్తింప చేయాలి



**నారాయణఖేడ్ నియోజకవర్గం జూన్ 16( సాక్ష్యం న్యూస్ )** ఇందిరమ్మ ఇళ్ళకు ఎలాంటి షరతులు లేకుండా ఇంటి నిర్మాణానికి పథకం డబ్బులు వర్తింప చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ తాసిల్దార్ కార్యాలయంలో ఉప తహసిల్దార్ రాజ్ పటేల్ గారికి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపియం పార్టి నారాయణఖేడ్ ఏరియ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ఇంటి స్థలంతో సంబంధం లేకుండా కట్టుకున్న ప్రతివారికి ఇందిరమ్మ ఇల్లు పథకం డబ్బులు వర్తింప చేయాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని 60 గజాల్లో కట్టుకోవాలని ప్రభుత్వం పథకాన్ని తీసుకొచ్చింది దీంతో 60 గజాలు అంటే చాలామంది ఇంత చిన్న స్థలంలో ఇల్లు కట్టుకుంటే సరిపోదని ఇల్లు సాంక్షన్ అయిన కట్టుకునే పరిస్థితి లేదు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ఆలోచించి ఇన్ని గజాలు అనేది కాకుండా ఇంటి స్థలంతో సంబంధం లేకుండా కట్టుకున్న ప్రతి హర్నునికి ప్రతి వారికి ఈ పథకం పేరుతో వచ్చే డబ్బులు ఇచ్చే విధంగా ఈ పథకం అమలు చేస్తే రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి ఇబ్బంది ఉండదని ఆపదలో ఉన్న వారికి ప్రభుత్వం ఇల్లు ఇచ్చి ఆదుకున్నదని ఒక ఆలోచన ఉంటుంది కావున ప్రభుత్వం కట్టుకున్న ప్రతివారికి ఇందిరమ్మ ఇల్లు పథకం ఈ విధంగా వర్తింప చేయాలని ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇంటి స్థలం కు సంబంధం లేకుండా ఈ పథకం అమలు చేసే విధంగా చూడాలని ఆయన అన్నారు. నాయకులు కోటరి నర్సిలు రాఘ ఉన్నరు.

### హిందూ శ్మశాన వాటిక సమస్యలపై

## జోనల్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్

**కూకట్పల్లి, బొల్లారం జూన్ 16 (సాక్ష్యం న్యూస్)** బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ కుకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ఐఏఎస్ ను కలసి, బొల్లారం133వ డివిజన్‌లోని హిందూ శ్మశాన వాటిక (స్మశానం) కు సంబంధించిన వివిధ సమస్యలపై సమగ్రంగా చర్చించిన స్మశాన వాటిక కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. సమస్యలన్నింటినీ వివరంగా విన్న జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి బొల్లారం శ్మశాన వాటిక కమిటీ సభ్యులు హాజరయ్యారు.

## మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

- రైతుల పక్షపాతి ప్రభుత్వం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్
- రైతు నేస్తం రైతన్నల నేస్తం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్









**మెదక్ జిల్లా ప్రతినిధి( సాక్ష్యం న్యూస్ )16 జూన్** రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు. రైతులకు కుటుంబాల్లో నెలకొన్న పండుగ వాతావరణం. ప్రతి మంగళవారం అనుభవజ్ఞులైన శాస్త్రవేత్తలతో 57 రైతు వేదికలలో సుస్థిర వ్యవసాయంపై సలహాలు సూచనలు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు.రైతు నేస్తం కార్యక్రమం లో భాగంగా 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని సోమవారం లాంఛనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు మెదక్ జిల్లా పాపన్నపేట మండలం పొడిచ న్ పల్లి రైతు వేదికలో సోమవారం ఏర్పాటు చేసిన రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా వ్యవసాయ అధికారి వినయ్,ఉద్యానవన శాఖాధికారి ప్రతాప్ సింగ్,మండల వ్యవసాయ అధికారి నాగమాధురి,విస్తరణ అధికారులు అభిలాష్,అసిఫ్,కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్,మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,రైతు నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజు చేయాలని సదుద్దేశంతో అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు. రైతాంగానికి భరోసా కల్పించే ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వమని 57 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ఏర్పాటు చేసి ప్రతి మంగళవారం శాస్త్రవేత్తలతో సుస్థిర వ్యవసాయంపై సలహాలు సూచనలు అందించడం రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ వ్యవసాయంపై రైతులు మొగ్గు చూపేలా శాస్త్రవేత్తల సలహాలు సూచనలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతు భరోసా , రైతు బీమా, రుణమాఫీ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేసే ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వమని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ సుమారు 02 కోట్ల రూపాయలు వ్యయంతో 57 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని రైతు నేస్తం రైతన్నల నేస్తం ప్రభుత్వం రైతాంగానికి అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. మన జిల్లాలో రైతు భరోసా రైతులకు 2, లక్షల 26,000 మంది రైతులకు 140 కోట్ల రూపాయలు ఇప్పటికే రైతుల ఎకౌంట్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన 35 వేల మంది రైతులకు రాబోవు తొమ్మిది రోజుల్లో వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఈరోజు ప్రారంభించడం జరిగిందని రైతులందరికీ సీజన్ కు ఎకరానికి 6000 రూపాయలు చొప్పున జమవుతాయని చెప్పారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ కూడా అందజేయడం జరుగుతుందన్నారు. రైతులకు సంబంధించి అనేక కార్యక్రమాలు ప్రభుత్వ సలహాలు సూచనలతో జిల్లాలో పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అధిక లాభం వచ్చే విధంగా ఆధునిక వ్యవసాయంపై సలహాలు సూచనలు అందిస్తారని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు




# ఐర్లాండ్ బౌలర్లపై ఇవిన్ లూయిస్ విధ్వంసం

ఐర్లాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 అంతర్జాతీయ సిరీస్‌లో వెస్టిండీస్ జట్టు 1-0 తేడాతో విజయం సాధించడంలో స్టార్ ఓపెనర్ ఇవిన్ లూయిస్ కీలక పాత్ర పోషించాడు. వర్షం కారణంగా మొదటి రెండు మ్యాచ్‌లు రద్దవగా, నిర్ణయాత్మక మూడో టీ20లో లూయిస్ బ్యాట్ ఝుళిపించి వెస్టిండీస్‌కు భారీ విజయాన్ని అందించాడు. జూన్ 15, 2025న బ్రెడీలో జరిగిన మూడో టీ20లో ఐర్లాండ్ కెప్టెన్ పాల్ స్టిర్లింగ్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే, ఈ నిర్ణయం వెస్టిండీస్‌కు కలిసొచ్చింది. ఓపెనర్లు ఇవిన్ లూయిస్, కెప్టెన్ షాయ్ హోప్ ఐర్లాండ్ బౌలర్లను ఉతికారేశారు. వీరిద్దరూ కేవలం 10.3 ఓవర్లలోనే 122 పరుగుల భారీ ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు.ఇవిన్ లూయిస్ కేవలం 44 బంతుల్లోనే 91 పరుగుల విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. అతని ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు, 8 భారీ సిక్సర్లు ఉన్నాయి. షాయ్ హోప్ కూడా 27 బంతుల్లో 51 పరుగులతో రాణించాడు. వీరిద్దరి వీరోచిత బ్యాటింగ్ ప్రదర్శనతో వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 256 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. ఇది టీ20ఐ చరిత్రలో వెస్టిండీస్ చేసిన రెండవ అత్యధిక స్కోరు కావడం విశేషం. కేసీ కార్టీ కూడా 22 బంతుల్లో అజేయంగా 49 పరుగులు చేసి జట్టు భారీ స్కోరుకు తోడ్పడ్డాడు.అనంతరం 257 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్, వెస్టిండీస్ బౌలర్ల ధాటికి తట్టుకోలేకపోయింది. ఐర్లాండ్ బ్యాటర్లు రోస్ అడైర్ (48), హ్యారీ టెక్టర్ (38) ఓ మోస్తరుగా రాణించినా, మిగతా బ్యాటర్ల నుంచి సరైన సహకారం లభించలేదు. ఐర్లాండ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 194 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో వెస్టిండీస్ 62 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి సిరీస్‌ను 1-0తో కైవసం చేసుకుంది.వెస్టిండీస్ తరపున ఆకేల్ హుస్సేన్ 3 వికెట్లు, జాసన్ హోల్డర్ 2 వికెట్లు తీసి ఐర్లాండ్ బ్యాటింగ్ లైనప్‌ను కుప్పకూల్చారు. ఈ మ్యాచ్‌లో ఇవిన్ లూయిస్ ప్రదర్శన అతనికి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును తెచ్చిపెట్టింది. గత ఇంగ్లాండ్ సిరీస్‌లో నిరాశపరిచిన వెస్టిండీస్ జట్టుకు ఈ సిరీస్ విజయం, ముఖ్యంగా లూయిస్ ప్రదర్శన ఎంతో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఈ గెలుపు కరీబియన్లకు ఎంతో అవసరమని కెప్టెన్ షాయ్ హోప్ పేర్కొన్నాడు. రాబోయే ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు ఇది మంచి సన్నాహంగా మారింది.ఐర్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌ను వెస్టిండీస్ గెలవడానికి ఎవిన్ లూయిస్ సహాయం చేశాడు. గత ఏడాది అక్టోబర్‌లో 1188 రోజుల తర్వాత అతను వన్డే క్రికెట్‌లోకి తిరిగి వచ్చాడు. సెంచరీ సాధించాడు, అలాగే సిరీస్ గెలిచేలా చేశాడు. అంతకు ముందు దాదాపు 3 సంవత్సరాలు లూయిస్ వన్డే జట్టుకు దూరంగా ఉన్నాడు. ఆనాడు పల్లెకెలెలో వర్షంతో ప్రభావితమైన ఆ మ్యాచ్‌లో ఆడటానికి అవకాశం వచ్చింది. వెస్టిండీస్ 22వ ఓవర్‌లోనే 195 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. ఆ వన్డేలో ఎవిన్ లూయిస్ 61 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సర్లతో అజేయంగా 102 పరుగులు చేశాడు.

# అరంగేట్రంలోనే లియామ్ మెక్‌కార్తీ చెత్త రికార్డు!

ఐర్లాండ్ జట్టు ఫాస్ట్ బౌలర్ లియామ్ మెక్‌కార్తీ ఆదివారం వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ టీ20ల్లో అరంగేట్రం చేశాడు.




లియామ్ మెక్‌కార్తీ టీ20 చరిత్రలోనే రెండో అత్యంత చెత్త బౌలింగ్ రికార్డును నమోదు చేశాడు. అయితే ఈ అరంగేట్ర మ్యాచ్ అతనికి ఓ పీడకలగా మారింది. ఐర్లాండ్‌లోని బ్రెడీ నగరంలో జరిగిన ఈ మ్యాచ్‌లో అతను వేసిన 4 ఓవర్ల కోటాలో ఏకంగా 81 పరుగులు ఇచ్చాడు.దీంతో టీ20లలో అత్యధిక పరుగులు సమర్పించుకున్న రెండో బౌలర్‌గా లియామ్ మెక్‌కార్తీ చెత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఈ లిస్ట్‌లో గాంబియాకు చెందిన మూసా జోబర్తే 93 పరుగులతో మొదటి స్థానంలో ఉన్నాడు. జింబాబ్వేపై మూసా జోబర్తే ఈ చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. అతని తర్వాత లియామ్ మెక్‌కార్తీ రెండో స్థానంలో నిలిచాడు. ఈ మ్యాచ్‌లో ఐర్లాండ్ కెప్టెన్ పాల్ స్టిర్లింగ్ టాస్ గెలిచి మొదట బౌలింగ్ ఎంచుకున్నాడు. ఈ క్రమంలో వెస్టిండిస్ బ్యాటర్లు లియామ్ మెక్‌కార్తీని లక్ష్యంగా చేసుకున్నారు. ఈ మ్యాచ్‌లో వెస్ట్ ఇండీస్ జట్టు బ్యాటింగ్ చేస్తున్నప్పుడు, ఐదో ఓవర్‌లో లియామ్ మెక్‌కార్తీకి బౌలింగ్ అప్పగించారు. అతను వేసిన మొదటి రెండు బంతుల్లో షాయ్ హోప్ రెండు సిక్సర్లు కొట్టాడు. ఆ తర్వాత, నాలుగో, ఐదో బంతుల్లో ఈవిన్ లూయిస్ రెండు ఫోర్లు కొట్టాడు. అతని మొదటి ఓవర్‌లోనే వెస్ట్ ఇండీస్ జట్టు 21 పరుగులు చేసింది. అతని రెండో ఓవర్‌లో ఈవిన్ లూయిస్ ఒక సిక్స్, 3 ఫోర్లు కొట్టాడు. అదే ఓవర్ చివరి బంతికి షాయ్ హోప్ ఒక ఫోర్ కొట్టాడు. ఆ ఓవర్‌లో వెస్ట్ ఇండీస్ జట్టు 24 పరుగులు చేసింది. తర్వాత అతని మూడో ఓవర్‌లో 18 పరుగులు వచ్చాయి. అతని చివరి ఓవర్‌లో ఒక ఫోర్, రెండు సిక్సర్లు కొట్టబడ్డాయి. దీని ద్వారా లియామ్ మెక్‌కార్తీ నాలుగు ఓవర్లలో 81 పరుగులు సమర్పించుకున్నాడు. దీనికి ముందు, గాంబియా దేశానికి చెందిన మూసా జోబర్తే 4 ఓవర్లలో 93 పరుగులు ఇచ్చాడు. ఈ చెత్త రికార్డును జింబాబ్వే జట్టుతో జరిగిన మ్యాచ్‌లో అతను సాధించాడు. ఇదే అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అత్యంత చెత్త బౌలింగ్ ప్రదర్శనగా ఉంది. ప్రస్తుతం ఐర్లాండ్ జట్టు లియామ్ మెక్‌కార్తీ నాలుగు ఓవర్లలో 81 పరుగులు ఇవ్వడం ద్వారా రెండో అత్యంత చెత్త టీ20 బౌలింగ్ రికార్డును నమోదు చేశాడు. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ జట్టు ధాటిగా ఆడింది. 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 256 పరుగులు చేసింది. తర్వాత ఆడిన ఐర్లాండ్ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 194 పరుగులు మాత్రమే చేసింది.




## క్రికెట్ నుంచి రిటైర్ అవమని
# విమర్శించారు

భారత క్రికెటర్ కరుణ్ నాయర్ ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ భారత జట్టులోకి రీ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ జట్టులో ఆడే అవకాశం పొందాడు. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన ఇంటర్వ్యూలో రెండు సంవత్సరాల క్రితం జరిగిన ఓ సంఘటనను అతడు పంచుకున్నాడు. తనను అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అవమని ఓ ప్రముఖ క్రికెటర్ సూచించాడని అందులో చెప్పాడు. ఆర్థికంగా నమ్మకాన్నిచ్చే ఫ్రాంచైజీ టీ20 లీగ్‌లు ఆడుకోమని తనకు సూచించాడని అందులో వివరించాడు. నాయర్ మాత్రం దేశవాళీల్లో రాణించి జాతీయజట్టులోకి తిరిగి ప్రవేశించాడు. ఈ నెల 20 నుంచి ఇంగ్లాండ్‌తో జరగనున్న ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌కు భారత జట్టు తరపున ఎంపికయ్యాడు. టీమ్‌ఇండియా ప్రకటించిన 18 మంది సభ్యుల బృందంలో ఒకడిగా చోటు దక్కించుకున్నాడు.నాకు ఇప్పటికీ గుర్తుంది. ఓ ప్రముఖ భారత క్రికెటర్ రెండు సంవత్సరాల క్రితం నాకు ఫోన్ చేశాడు. నన్ను అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోమన్నాడు. ఆర్థికంగా నమ్మకం కోసం విదేశీ టీ20 లీగుల్లో ఆడమని సూచించాడు. అతడు చెప్పినట్లు చేయడం సులువే. కానీ నా లక్ష్యం తిరిగి భారత జట్టులో ఆడటమే. ఈ సంఘటన రెండేళ్ల క్రితం జరిగింది. కానీ ఇప్పుడు నేను టీమ్ ఇండియాలో చోటు దక్కించుకున్నాను" అని ఇంటర్వ్యూలో కరుణ్ నాయర్ అన్నాడు. అతడు ప్రస్తుతం మంచి ఫామ్‌లో కనిపిస్తున్నాడు. తాజాగా ఇంగ్లాండ్ లయన్స్‌తో ఇండియా ఏ జట్టుతో తలపడినా అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో అతడు అద్భుతంగా బ్యాటింగ్ చేసి డబుల్ సెంచరీ సాధించాడు.ప్రస్తుత భారత జట్టు కోచ్ గౌతమ్ గంభీర్ కూడా కరుణ్ నాయర్‌కు మద్దతుగా నిలుస్తున్నాడు. ఈ సందర్భంగా గంభీర్, నాయర్‌ను ఉద్దేశించి కొన్ని మాటలు మాట్లాడారు. 'మీరు ఎన్ని పరుగులు చేసినా అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే ఎప్పటికీ వదులుకోని మనస్తత్వం. అదే మిమ్మల్ని తిరిగి జట్టులోకి తీసుకువచ్చింది. ఇది మొత్తం ప్రపంచానికి స్ఫూర్తినిచ్చే విషయం' అని అన్నాడు. అలాగే కౌంటీ క్రికెట్ ఆడిన అనుభవం ఉన్న కరుణ్ టీమ్‌ఇండియాకు ఎంతో మేలు చేస్తాడని గౌతమ్ గంభీర్ తన అభిప్రాయం వ్యక్తంచేశాడు. కరుణ్ నాయర్ 2023–2024 కౌంటీ ఛాంపియన్‌షిప్ సీజన్లలో నార్తాంప్టన్‌షైర్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 10 మ్యాచ్‌ల్లో 736 పరుగులు చేశాడు. ఇందులో చిరస్మరణీయమైన ఓ డబుల్ సెంచరీ కూడా ఉంది. అలాగే 2024–2025 రంజీ ట్రోఫీలో విదర్భకు ప్రాతినిధ్యం వహించిన అతడు 16 ఇన్నింగ్స్‌ల్లో 863 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు, రెండు అర్ధ సెంచరీలున్నాయి.



# అక్టోబర్ 5న భారత్, పాకిస్తాన్ మ్యాచ్

## మహిళల వన్డే వరల్డ్ కప్ 2025 షెడ్యూల్ విడుదల


మహిళల క్రికెట్ వన్డే ప్రపంచ కప్ 2025 షెడ్యూల్ వచ్చేసింది. ఆపరేషన్ సిందూర్ తరువాత భారత్, పాక్ తొలిసారిగా తలపడనున్నాయి. కొలంబో వేదికగా భారత్, పాకిస్తాన్ మ్యాచ్ షెడ్యూల్ చేశారు. సెప్టెంబర్ 30 నుండి నవంబర్ 2 వరకు భారతదేశం, శ్రీలంక వేదికలలో మహిళల వన్డే వరల్డ్ కప్ జరగనుంది. 8 జట్లు పాల్గొనే ఈ టోర్నమెంట్ లో మొత్తం 31 మ్యాచ్‌లు ఆడతారు. వన్డే వరల్డ్ కప్ పూర్తి షెడ్యూల్ వివరాలు వెల్లడించారు. భారత్–పాకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్ ఎప్పుడు జరుగుతుందో పూర్తి వివరాలు ఇక్కడ అందిస్తున్నాం. ప్రతి మ్యాచ్ వేదిక మరియు సమయం వివరాలు ఇక్కడ ఉన్నాయి.మహిళల వన్డే ప్రపంచ కప్ 2025 మొదటి మ్యాచ్ మంగళవారం, సెప్టెంబర్ 30న బెంగళూరులోని %వీ%. చిన్నస్వామి స్టేడియంలో జరగనుంది. తొలి మ్యాచ్‌లో ఆతిథ్య భారత్, శ్రీలంక జట్లు తలపడనున్నాయి. హైబ్రిడ్ మోడల్‌లో జరిగే ఈ ఐసీసీ మెగా టోర్నమెంట్‌లో పాకిస్తాన్ క్రికెట్ జట్టు తమ అన్ని మ్యాచ్‌లను కొలంబోలోని %=% ప్రేమదాస స్టేడియంలో ఆడేలా ప్లాన్ చేశారు నిర్వాహకులు. ప్రపంచ కప్‌లో ఆతిథ్య భారత జట్టుతో పాటు ఆస్ట్రేలియా, పాకిస్తాన్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, శ్రీలంక జట్లు పాల్గొంటాయి. ఫార్మాట్ గురించి చెప్పాలంటే ఇది రౌండ్–రాబిన్ మెథడ్‌లో జరుగుతుంది. తర్వాత 2 సెమీ–ఫైనల్స్ ఉంటాయి. సెమీఫైనల్ విజేతలు ఫైనల్లో వరల్డ్ కప్ కోసం తలపడతారు.భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య మహిళల ప్రపంచ కప్ మ్యాచ్ అక్టోబర్ 5న జరగనుంది. శ్రీలంకలోని కొలంబోలోని %=%. ప్రేమదాస స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది.

### ప్రపంచ కప్‌లో భారత జట్టు షెడ్యూల్

సెప్టెంబర్ 30: భారత్ – శ్రీలంక – బెంగళూరు – మధ్యాహ్నం 3 గంటలకు
అక్టోబర్ 5: భారత్ – పాకిస్తాన్ – కొలంబో – మధ్యాహ్నం 3 గంటలకు
అక్టోబర్ 9: భారత్ – దక్షిణాఫ్రికా – వైజాగ్ – మధ్యాహ్నం 3 గంటలకు
అక్టోబర్ 12: భారత్ – ఆస్ట్రేలియా – వైజాగ్ – మధ్యాహ్నం 3 గంటలకు
అక్టోబర్ 19: భారత్ – ఇంగ్లాండ్ – ఇండోర్ – మధ్యాహ్నం 3 గంటలకు
అక్టోబర్ 23: భారత్ – న్యూజిలాండ్ – గౌహతి – మధ్యాహ్నం 3 గంటలకు
అక్టోబర్ 26: భారత్ – బంగ్లాదేశ్ – బెంగళూరు – మధ్యాహ్నం 3 గంటలకు

పాకిస్తాన్ మహిళల క్రికెట్ జట్టు ప్రపంచ కప్ సెమీఫైనల్‌కు చేరితే అక్టోబర్ 29న జరిగే మొదటి సెమీఫైనల్ మ్యాచ్ కొలంబోలో జరుగుతుంది. సెమీస్ గెలిచి పాక్ ఫైనల్ కనుక చేరితే ఫైనల్ కూడా అక్కడే జరుగుతుంది. పాకిస్తాన్ సెమీఫైనల్‌కు చేరకపోతే మొదటి సెమీఫైనల్ గౌహతిలో, ఫైనల్ మ్యాచ్ బెంగళూరులో నిర్వహించేలా ప్లాన్ చేశారు.

## ఊహించని ఆటతీరుతో రాణిస్తున్న శార్దూల్ ఠాకూర్



భారత టెస్ట్ జట్టు ప్రాక్టీస్ మ్యాచ్‌లో ఎవరూ ఊహించని ఆటతీరుతో శార్దూల్ ఠాకూర్ అందరినీ ఆశ్చర్యపరిచారు. శార్దూల్ ఠాకూర్ మొదట బౌలింగ్‌లో నాలుగు వికెట్లు పడగొట్టాడు. ప్రముఖ బౌలర్లు అయిన జస్‌ప్రీత్ బుమ్రా ఒక్క వికెట్ కూడా తీయలేదు. ఇతర బౌలర్లు అయిన మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ తలా రెండు వికెట్లు మాత్రమే తీశారు. ఈ పరిస్థితుల్లో శార్దూల్ ఠాకూర్ 4 వికెట్లు తీసి అదరగొట్టాడు. అదే కాకుండా తర్వాత బ్యాటింగ్‌లోనూ తన సత్తా చాటాడు. ప్రాక్టీస్ మ్యాచ్ మూడో రోజు ఆటలో బ్యాటింగ్‌లో శార్దూల్ ఠాకూర్ 68 బంతుల్లో 122 పరుగులు చేసి అదరగొట్టాడు. దీని ద్వారా నితీష్ కుమార్ రెడ్డిపై ఒత్తిడి పెరిగింది. దీనికి ముందు జరిగిన ఇంగ్లాండ్ లయన్స్ జట్టుతో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో నితీష్ కుమార్ రెడ్డి ఒకే ఒక్క అర్ధ సెంచరీ మాత్రమే సాధించాడు. అతని బౌలింగ్ కూడా పేలవంగానే ఉంది. నితీష్ స్థానంలో శార్దూల్ ఠాకూర్‌ను జట్టులోకి తీసుకున్నా ఆశ్చర్యపోనవసరం లేదు. ప్రస్తుతం ఇంగ్లాండ్ జట్టుతో 5 టెస్ట్ మ్యాచ్‌లు ఆడేందుకు భారత జట్టు ఇంగ్లాండ్‌లో క్యాంప్ వేసింది. అక్కడ ప్రాక్టీస్ మ్యాచ్‌లు ఆడుతోంది. ప్రాక్టీస్ మ్యాచ్‌లో శార్దూల్ ఠాకూర్ అద్భుతంగా రాణించాడు. నాలుగు వికెట్లు తీయడంతో పాటు ధాటిగా 122 పరుగులు చేసి అదరగొట్టాడు. ఈ ప్రాక్టీస్ మ్యాచ్‌లో శార్దూల్ ఠాకూరే అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు కావడం గమనార్హం.దీని కొనసాగింపుగా శార్దూల్ ఠాకూర్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లో చేర్చాల్సిన అవసరం ఏర్పడింది. శార్దూల్‌ను చేర్చాలంటే మరొక ఫాస్ట్ బౌలర్‌ను తొలగించాలి లేదా ఆల్‌రౌండర్‌గా ఉన్న నితీష్ కుమార్ రెడ్డిని తొలగించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో నితీష్ కుమార్ రెడ్డిని తొలగిస్తారని అంచనా వేస్తున్నారు. నితీష్ కుమార్ రెడ్డి ఆస్ట్రేలియాలో చేసిన ఒక సెంచరీ తప్ప, మరే ఇతర గొప్ప ప్రదర్శన చేయలేదు. ముఖ్యంగా బౌలింగ్‌లో నితీష్ కుమార్ రెడ్డి రోజురోజుకు పేలవంగా మారుతున్నాడు.

# ఫైనల్ ఓటమికి జోష్ హేజిల్‌వుడ్ కారణం!

## మాజీ క్రికెటర్ మిచెల్ జాన్సన్

ఆస్ట్రేలియా టీమ్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఓటమిపై మాజీ క్రికెటర్ మిచెల్ జాన్సన్ ఘాటుగా స్పందించాడు. జోష్ హేజిల్‌వుడ్ లాంటి ఆటగాళ్ల వల్లే ఆసీస్ ఓడిపోయిందని విమర్శించాడు. జాతీయ జట్టు ఆస్ట్రేలియాకు కీలకమైన వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ సమయంలో %ఖూా%లో %=జదీ% జట్టు కోసం ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఆడటంపై జోష్ హేజిల్‌వుడ్‌ను టార్గెట్ చేశాడు. ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఓడిపోయిన మాజీలు భిన్నంగా స్పందిస్తున్నారు. దక్షిణాఫ్రికా ఫైనల్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాను 5 వికెట్ల తేడాతో ఓడించి 27 సంవత్సరాల తర్వాత తన రెండవ %×జజ% టైటిల్‌ను సాధించింది. హేజిల్‌వుడ్ తన జాతీయ జట్టు కంటే %=జదీ%కి ప్రాధాన్యత ఇచ్చాడని జాన్సన్ విమర్శలు గుప్పించాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%) ప్లేఆఫ్‌ల క్వాలిఫైయర్–1లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి ఐపీఎల్ ఫైనల్‌కు చేరుకుంది, ఆ తర్వాత ఫైనల్‌లో ఇదే జట్టును ఓడించి తన తొలి %ఖూా% టైటిల్‌ను ఆర్సీబీ గెలుచుకుంది. జట్టు విజయంలో జోష్ హేజిల్‌వుడ్ కీలకపాత్ర పోషించాడు. ప్లేఆఫ్‌ల కోసం ప్రత్యేకంగా ఆస్ట్రేలియా నుండి తిరిగి హేజిల్2వుడ్ భారత్‌కు తిరిగొచ్చాడు. భారత్–పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల కారణంగా %ఖూా% 2025 మధ్యలో వారం రోజులపాటు నిలిపివేశారు. మే 17 నుండి ఐపీఎల్ మళ్లీ ప్రారంభమైంది. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా ఆటగాళ్లకు తిరిగి రావడం కష్టంగా ఉంది. తరువాత వాళ్లు ఇంగ్లాండ్‌లో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడాల్సి ఉంది. హేజిల్‌వుడ్, పాట్ కమ్మిన్స్ డబ్ల్యూటీసీ ఫైనల్ జట్టు సభ్యులు, అయితే %ఖూా% మిగిలిన మ్యాచ్‌ల కోసం భారతదేశానికి తిరిగి రావాలని హేజిల్ వుడ్ నిర్ణయించుకున్నాడు. దక్షిణాఫ్రికా ఆటగాళ్లు తిరిగి వచ్చినా, ప్లేఆఫ్‌లకు ముందు తమ జాతీయ జట్టుకు తిరిగి వెళ్లారు. మిచెల్ జాన్సన్ మాట్లాడుతూ, "జోష్ హేజిల్‌వుడ్ కొంతకాలంగా ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతున్నాడు. అతడు జాతీయ జట్టుకు బదులుగా ఐపీఎల్ ఆడాలని నిర్ణయించుకున్నాడు. ఇది ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ కోసం సన్నాహాలపై అనుమానాలు రేకెత్తిస్తోంది. జోష్ హేజిల్‌వుడ్ మొదటి ఇన్నింగ్స్‌లో 15 ఓవర్లు వేసి కేవలం 1 వికెట్ మాత్రమే తీశాడు. ఈ ఇన్నింగ్స్‌లో కమ్మిన్స్ 6 వికెట్లు తీశాడు. దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లోనూ అతడు ఒకే ఒక్క వికెట్ తీశాడు. ఈ ఇన్నింగ్స్‌లో హేజిల్‌వుడ్ 19 ఓవర్లలో 58 పరుగులు ఇచ్చాడు. %ఖూా%లో హేజిల్‌వుడ్ ప్రదర్శన గురించి ప్రస్తావించాల్సి వస్తే.. అతను 12 మ్యాచ్‌ల్లో 22 వికెట్లు తీసి తొలి ఐపీఎల్ ట్రోఫీ నెగ్గడంలో కీలకపాత్ర పోషించాడు. %=జదీ% నుంచి అత్యధిక వికెట్లు తీసిన ప్లేయర్, ఈ సీజన్లో అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలిచాడు."మిచెల్ స్టార్క్, హేజిల్‌వుడ్, పాట్ కమ్మిన్స్, నాథన్ లియోన్‌లతో కూడిన 'బిగ్ ఫోర్' బౌలింగ్ దాడిని భవిష్యత్తులో బెస్ట్ అని పరిగణించలేము. సీనియర్ ఆటగాళ్లు యాషెస్ తర్వాత రిటైర్మెంట్ వరకు కొనసాగితే, ఇది సరైన విధానమా అనే ప్రశ్న తలెత్తుతుంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాలి. కొత్త ఆటగాళ్లను ఎంచుకోవడంలో విశ్వాసం చూపించాలి."సామ్ కాన్‌స్టాస్, జోష్ ఇంగ్లిస్, స్కాట్ బోలాండ్ వంటి ఆటగాళ్లు భిన్నంగా ఆలోచిస్తారు. వారు 36 ఏళ్లు పైబడినా అవకాశం వచ్చిన ప్రతిసారీ తమను తాము నిరూపించుకోవడానికి ఆసక్తి చూపారు. చాలా సాధించిన పెద్ద వయసు గల ఆటగాళ్లకు ఎన్నటికీ వ్యతిరేకం కాదు. కానీ కొన్ని పరిస్థితుల్లో కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలి. వెస్టిండీస్‌తో జరిగే సిరీస్‌లో ఇది సరైన అవకాశం కానుందని" మిచెల్ జాన్సన్ అభిప్రాయపడ్డాడు.





# అందాలు ఆరబోస్తున్న కన్నప్ప హీరోయిన్

టాలీవుడ్‌ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. కొత్త హీరోయిన్స్ చాలా మంది తన అందంతో నటనతో ఆకట్టుకుంటున్నారు. అలా టాలీవుడ్ కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలతో తన కెరీర్ ను ప్రారంభించింది. అందాల భామ ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్ లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్ గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. మంచు విష్ణు తెరకెక్కిస్తున్న కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు. కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు చుస్తే నోరెళ్లబెట్టాల్సిందే.. ఈ ఫొటోలకు కుర్రాళ్ళు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.



# రాజాసాబ్ టీజర్ విడుదల

## ప్రభాస్ ఫ్యాన్స్‌కు పండగ

రెబల్ స్టార్ ప్రభాస్ 'సలార్', 'కల్కి 2898 ఏడీ' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న తర్వాత మారుతి దర్శకత్వంలో ది రాజా సాబ్ చిత్రం మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ఈ చిత్రంతో వింటేజ్ ప్రభాస్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తామని దర్శకుడు మారుతి చాలా బలంగా చెబుతున్నారు. 'ది రాజా సాబ్' నుంచి ఇప్పటి వరకు విడుదలైన స్టిల్స్ చూస్తే అభిమానుల్లో కూడా నమ్మకం బలపడింది. ది రాజా సాబ్ చిత్రం రొమాంటిక్ హారర్ కామెడీ జానర్‌లో రూపొందుతోంది. ప్రభాస్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిధి కుమార్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. దాదాపు చిత్ర షూటింగ్ పూర్తైనట్టు తెలుస్తుండగా, ఈ మూవీని డిసెంబర్ 5, 2025న విడుదల చేయనున్నట్టు కొద్ది రోజుల క్రితం ప్రకటించారు మేకర్స్ . ఇక చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా కొద్ది సేపటి క్రితం టీజర్ విడుదల చేశారు. ఇది ఫ్యాన్స్ అంచనాలని రెట్టింపు చేసింది. వింటేజ్ ప్రభాస్ ఈజ్ బ్యాక్ అని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.ఇక ఇప్పటి నుండి ఇండియా అంతా 'రాజా సాబ్' మ్యాడ్‌నెస్ చూస్తుంది. ప్రేక్షకులు అందరికీ ఒక విజువల్ ఫీస్ట్. టీజర్ మాత్రం చితక్కొట్టేసింది. ఇన్నాళ్లు వెయిట్ చేసిన దానికి మంచి ప్రతిఫలం దక్కిందని నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు.ఫ్యాన్స్ ప్రభాస్ ను ఎలా చూడాలనుకుంటున్నారో మారుతి ప్రభాస్ ను అలా చూపించారు. ట్రైలర్లో చివరి షాట్, డైలాగ్ మాత్రం అందరికీ నచ్చేలా ఉంది.148 సెకన్ల నిడివి ఉన్న ఈ రాజా సాబ్ టీజర్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ముగ్గురు హీరోయిన్ల గ్లామర్, వారితో ప్రభాస్ చేసిన సీన్లు, కామెడీ, రొమాంటిక్ ట్రాక్ అదిరిపోయింది. ఇక సంజయ్ దత్ వింత గెటప్స్, ఆ రాజ మహల్ చుట్టూ జరిగే కథ, హారర్ ఎలిమెంట్స్ అదిరిపోయాయి అనే చెప్పాలి. వీఎఫ్ఎక్స్ కూడా బాగుంది. ఈ టీజర్‌ను అధికారికంగా విడుదల చేయకముందే ఆన్‌లైన్‌లో లీక్ కావడం, మేకర్స్‌కు ఆందోళన కలిగించింది. లీక్ అయిన కంటెంట్‌ను షేర్ చేసే అకౌంట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరికలు జారీ చేశారు. ప్రభాస్ అభిమానులు ఈ చిత్రంపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం ఐదు భాషల్లో వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా భారీ హవేలీ సెట్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. 41,256 స్క్వేర్ ఫీట్ విస్తీర్ణంతో ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ రాజీవన్ నంబియార్ ఈ రికార్డ్ స్థాయి హవేలీ సెట్ ను నిర్మించారట.. భారతీయ సినిమా చరిత్రలో మరే హారర్ మూవీకి ఇంత భారీ సెట్ నిర్మించలేదు. ఈ సినిమాతో ప్రభాస్ క్రేజ్ మరింత పెరగనుందని అంటున్నారు.

# పవన్ కల్యాణ్‌కు డైరెక్ట్ చేయాలని ఉంది : ధనుష్

టాలీవుడ్ స్టార్ హీరో, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో సినిమా చేయాలని చాలా మంది టెక్నీషియన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. అయితే ఇప్పుడు పవన్ కళ్యాణ్ రాజకీయాలతో బిజీగా ఉండడం వలన సినిమాల సంఖ్య తగ్గించే అవకాశం ఉంది. గతంలో ఆయన కమిటైన మూడు సినిమాలని ప్రస్తుతం పూర్తి చేసే పనిలో ఉన్నాడు పవన్. ఇటీవలే హరిహర వీరమల్లు, ఓజీ చిత్రాల షూటింగ్ పూర్తి చేసిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం చేస్తున్నాడు. అయితే పవన్ కళ్యాణ్‌ని డైరెక్ట్ చేయాలనే కోరిక తనకి ఉందని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన కుబేర సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో తమిళ స్టార్ హీరో ధనుష్ ఆసక్తికర కామెంట్స్ చేశాడు. తెలుగులో నాకు డైరెక్షన్ చేసే అవకాశం వస్తే, పవన్ కళ్యాణ్ సార్‌ను డైరెక్ట్ చేయాలనుంది అని ధనుష్ చెప్పగానే, ఆడిటోరియం మొత్తమూ ఉర్రూతలూగింది. అభిమానులు ఈలలు, కేకలతో జోరుగా



స్పందించారు. పవన్ కళ్యాణ్ పట్ల తన అభిమానాన్ని ధనుష్ ఇప్పటికే ఎన్నోసార్లు వ్యక్తం చేశారు. గతంలోనూ "తెలుగులో నాకు ఇష్టమైన హీరో పవన్ కళ్యాణ్" అని చెప్పిన ధనుష్, ఇప్పుడు మరో అడుగు ముందుకేసి, ఆయనని నేను డైరెక్ట్ చేయాలనుకుంటున్నా అని చెప్పడం అభిమానుల్లో ఆనందం నింపింది. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న కుబేర సినిమాలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో రష్మిక మందన్నా, నాగార్జున కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం జూన్ 20న విడుదల కానుంది. ఈ చిత్ర విజయంపై మంచి అంచనాలే ఉన్నాయి. గత రాత్రి జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు దర్శక దిగ్గజం ఎస్.ఎస్. రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యాంకర్ సుమ తో ధనుష్ చేసిన సరదా సంభాషణ కూడా ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. . ఒకటో తారీఖు కష్టాలు మీకూ ఉంటాయా అని సుమ ప్రశ్నించింది. ధనుష్ బదులిస్తూ నాకు ఎందుకు ఉండవు, పక్కాగా ఉంటాయి. మీరు రూ. 150 సంపాదిస్తే 200 సమస్యలు ఉంటాయి. నేను కోటి సంపాదిస్తే 2 కోట్ల సమస్యలు ఉంటాయి అని ధనుష్ తెలిపారు. ఇక ధనుష్ నటిస్తున్న కుబేర విజయవంతమైతే, ధనుష్ నుంచి మరిన్ని తెలుగు సినిమాలు రావడం ఖాయం అనే నమ్మకం అభిమానుల్లో నెలకొంది.

# వెకేషన్‌లో ఫొటోలు షేర్ చేసిన సురేఖావాణి. సుప్రీత

ప్రముఖ క్యారెక్టర్ యాక్టర్ సురేఖా వాణి, అమె ముద్దుల తనయ సుప్రీత మరోమారు సోషల్ మీడియా దుమ్ము దులిపేస్తున్నారు. రీసెంట్‌గా.. ఇద్దరు కలిసి వెకేషన్ వెళ్లిన వారు అక్కడ సరదాగా గడుపుతూ, ప్రకృతిని ఆస్వాదిస్తున్నారు. ఈ క్రమంలో తమ డ్రెస్సింగ్ స్టైల్‌లో హాట్ నెస్ పెంచి వీక్షకులకు అదిరే ట్రీట్ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు తమ ఇన్ స్టాలో షేర్ చేయడంతో చూసిన వారంతా వారి గ్లామర్‌కు ఫిదా అవుతున్నారు. ఈ దృశ్యాలు తిలకించిన ఫాలోవర్లంతా సరిపోయారు ఇద్దరు.. సాగుతుంది మీకలాగా అంటూ సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలోని బామ డైలాగును వీరిద్దరికి అన్వయిస్తూ కామెంట్లు చేస్తునే ఒకటికి రెండు మార్లు ఆ చిత్రాలు చూసేస్తున్నారు. ప్రస్తుతం వీరి వీడియో, ఫొటోలు సామజిక మాధ్యమాల్లో బాగా ట్రెండ్ అవుతున్నాయి. వయస్సుకు సంధం లేకుండా చాలా మంది వారి ఫొటోలకు లైక్‌లు కొడుతూ మీరిలాగే కలకాలం హ్యాపీగా ఉండాలని కోరుకుంటున్నారు.






# న్యూలుక్‌తో అలరిస్తున్న శివానీ

ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు అని చెప్పారు. అయితే మొదటి రోజు షూటింగ్ జరిగే వరకు నేనే హీరోయిన్ అనేది నమ్మలేకపోయా.. అని తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను అలరిస్తుంది.

# లండన్‌లో జాన్వీ అందాల విందు

ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉ



ంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు అని చెప్పారు. అయితే మొదటి రోజు షూటింగ్ జరిగే వరకు నేనే హీరోయిన్ అనేది నమ్మలేకపోయా.. అని తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను అలరిస్తుంది.

# మంచులక్ష్మి ఎకిపారేస్తున్న నెటిజన్లు

మోహన్ బాబు ముద్దులు కూతరు మంచు లక్ష్మీ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. హెూస్ట్‌గా కెరీర్ తొలినాళ్లలో అదరగొట్టిన మంచు లక్ష్మీ ఆ తర్వాత నటిగా మారింది. వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ ప్రేక్షకులని మెప్పిస్తుంది. ఇదే క్రమంలో హనీరోజ్ మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్ తో కలిసి ఓ సినిమా చేసింది మంచు లక్ష్మీ. ఆ సినిమా పేరు మాన్‌స్టర్. ఈ సినిమా సస్పెన్స్ థిల్లర్ గా తెరకెక్కింది. ఈ సినిమాలో మంచు లక్ష్మీ కీలక పాత్ర పోషించింది. అలాగే ఈ సినిమాలో మంచు లక్ష్మీ,హనీరోజ్ లెస్బియన్స్ గా నటించారు. అంతే కాదు ఈ సినిమాలో లక్ష్మీ మంచు, హనీ రోజ్ డీప్ లిప్ కిస్ కూడా ఉంది. ఈ మూవీ క్లైమాక్స్ సీన్ లో లక్ష్మీ మంచు, హనీ రోజ్ లిప్ లాక్ సీన్ ఉండగా, ఇంటిమేట్ సీన్స్ లో ఈ ఇద్దరు రెచ్చిపోయి నటించారు. సినిమా వచ్చి చాలా రోజులే అయినా మరోసారి యూట్యూబ్‌లో ఈ మూవీ సీన్స్ వైరల్ అవుతున్నాయి. ఇక ఇదిలా ఉంటే కరణ్ జోహార్ హెూస్ట్ చేస్తూ నిర్మిస్తున్న ఇండియన్ వర్షెన్ ది ట్రైటర్స్ లో మంచు లక్ష్మీ కీలక పాత్రలో కనిపిస్తుంది. ఉల్లు ఫ్లాట్ ఫామ్ బోల్డ్ స్టార్స్ కూడా ఇందులో పాల్గొంటున్నారు. అయితే తాజాగా మంచు లక్ష్మీ ఎంట్రీకి సంబంధించిన ఎపిసోడ్ స్ట్రీమ్ కాగా, అందులో ఓ కంటెస్టెంట్‌తో మంచు లక్ష్మీ గొడవపడింది. రామాయణంలో రాముడు నీటిలో చూస్తూ పైన ఉన్న చేపని విల్లుతో కొట్టాడని వాదనకి దిగింది. దీంతో ఎవరు ఈమె? ఏం మాట్లాడుతుంది అంటూ నార్త్ ఇండియన్స్ మంచు లక్ష్మీకి సంబంధించిన క్లిప్పింగ్‌ని సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ చేస్తున్నారు. ఈవిడ మహాభారత కథని రామాయణంగా మార్చిందని ట్రోల్ చేస్తున్నారు. ఈ వీడియోలో మంచు లక్ష్మీని చూసిన తెలుగోళ్లు కూడా తెగ తిట్టేస్తున్నారు. ఆ అవతారం ఏంది? ఆ కథేంది? పరువు తీస్తున్నావు కదా అంటూ తిట్టిపోస్తున్నారు.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756